ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్)..
డిజిటల్ డేటా కోసం వైసీపీ డిమాండ్

# అఖండ భూమి
AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



బెంగాల్ అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 71 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 08-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ఉపరితల ద్రోణి రెండు తెలుగు రాష్ట్రాలకు 3 రోజుల పాటు వర్ష సూచన

- కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- ద్రోణి ప్రభావంతో మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని వెల్లడించిన వాతావరణ శాఖ
- ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం



తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ శాఖ ఉపశమనాన్ని కలిగించే వార్త చెప్పింది. కర్ణాటక నుండి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు రెండు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వాతావరణ మార్పుల వల్ల గత కొన్ని రోజులుగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి, వాతావరణం చల్లబడే అవకాశం - మిగతా 2 లో

## టీటీడీ పాలకమండలి నిర్ణయాలు

ఖమ్మంలో శ్రీవారి ఆలయానికి ఆమోదం

- ఖమ్మంలో 20 ఎకరాల్లో శ్రీవారి ఆలయ నిర్మాణానికి ఆమోదం
- వేసవి రద్దీ దృష్ట్యా జులై 15 వరకు సిఫార్సు లేఖలపై దర్శనాల రద్దు
- టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా ప్రముఖ గాయని శోభరాజు నియామకం
- ఉద్యోగుల ఆరోగ్య బీమా రీయింబర్స్‌మెంట్ పరిమితి రూ. 5 లక్షలకు పెంపు
- తిరుమలలో పలు అభివృద్ధి పనులకు భారీగా నిధుల కేటాయింపు



తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి భక్తుల సౌకర్యాలు, ఆలయాల అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం లక్ష్యంగా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. తిరుమలలోని అన్నమయ్య భవనంలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణలోని ఖమ్మంలో 20 ఎకరాల్లో శ్రీవారి ఆలయ - మిగతా 2 లో

## పవన్ కల్యాణ్ చొరవ

వర్తనపల్లి శివాలయానికి టీటీడీ రూ. 55 లక్షలు మంజూరు!



- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో శివాలయ పునర్నిర్మాణం
- వర్తనపల్లి ఆలయానికి రూ. 55 లక్షలు మంజూరు చేసిన టీటీడీ
- పాడేరు పర్యటనలో గ్రామస్థులకు హామీ ఇచ్చిన పవన్ కల్యాణ్
- ఆలయంతో పాటు కొత్త విగ్రహాలు, ధ్వజస్తంభం ఏర్పాటుకు ప్రణాళిక

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని - మిగతా 2 లో

## అతుకులు లేని జాతీయ జెండాతో అద్భుతం

నేతన్నను అభినందించిన మంత్రి లోకేశ్



- అతుకులు లేని జాతీయ జెండాను రూపొందించిన నేతన్న
- పశ్చిమ గోదావరి జిల్లా కళాకారుడు సత్యనారాయణకు అంతర్జాతీయ రికార్డులు
- చేనేత కళాకారుడిని అభినందించిన మంత్రి నారా లోకేశ్
- ఆంధ్రకు గుర్తింపు తేవాలన్నదే తన లక్ష్యమన్న సత్యనారాయణ

పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన చేనేత కళాకారుడు రుద్రాక్షల రామలింగ సత్యనారాయణను - మిగతా 2 లో

## బెంచ్ మార్క్ సెట్ చేసేలా
# ఏపీ అభివృద్ధి చెందాలి

జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో చంద్రబాబు దిశానిర్దేశం

- సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టే (ఔ-ఐ-ఔజ) ప్రభుత్వ విధానమని ప్రకటించిన సీఎం
- రాష్ట్ర అభివృద్ధిలో దేశానికి బెంచ్‌మార్క్‌గా నిలవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం
- ఫైళ్లు కదలడం కాదు, ఫలితాలు కదలాలంటూ పాలనలో వేగంపై స్పష్టత
- గత ప్రభుత్వం నుంచి రూ.9.74 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా వచ్చాయని వెల్లడి
- రూ.23 లక్షల కోట్ల ఒప్పందాలతో ఏపీకి గూగుల్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి దిగ్గజ సంస్థలు




సంక్షేమం (Welfare), అభివృద్ధి (Development), సంపద సృష్టి (Wealth Creation).. ఈ మూడూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని, ఈ ఔ-ఐ-ఔజ సైకిల్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లడం ద్వారానే

## రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు



- వడ్ల కుప్పల వద్ద రైతుల గుండెలు ఆగిపోతున్నాయని ఆవేదన
- నెల రోజులుగా వడ్లను కొనుగోలు చేయడం లేదని విమర్శ
- తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఆరోపణ

వడ్ల కుప్పల వద్ద రైతుల గుండెల ఆగిపోతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనీస కనికరం - మిగతా 2 లో

# కేటీఆర్ పై క్రిమినల్ కేసు నమోదు

- రైతు సంగ్రామ సదస్సు వేదికగా రాహుల్, రేవంత్ లపై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు
- కేటీఆర్ వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయంటూ కాంగ్రెస్ నేతల ఫిర్యాదు
- బీఎన్ఎస్ సెక్షన్లు 504, 505 కింద కేసు నమోదు చేసిన పోలీసులు
- సమాధానం చెప్పలేకే దాడులు.. బండి సంజయ్‌పై కేటీఆర్ ఫైర్




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై వరంగల్‌లో క్రిమినల్ కేసులు నమోదు కావడం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఉత్కంఠ రేపుతోంది. హన్మకొండ 'రైతు సంగ్రామ సదస్సు' వేదికగా ఆయన చేసిన

## గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారుపై దాడిని ఖండించిన కేటీఆర్, హరీశ్



- కరీంనగర్‌లో గంగుల కార్యాలయం వద్ద బీజేపీ కార్యకర్తల దాడి
- కౌశిక్ రెడ్డికి ఫోన్ చేసిన కేటీఆర్
- ప్రజాస్వామ్యంపై దాడి అన్న హరీశ్ రావు

కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడి - మిగతా 2 లో

# సీఎం కుర్చీకి దారేది?

- విజయ్ తో కలిసొచ్చేదెవరు
- తమిళనాట ముక్కోణ రాజకీయ చదరంగం!
- మెజార్టీ నిరూపించుకోవాలన్న గవర్నర్
- రిసార్ట్ కు ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలు
- క్షణక్షణం ఉత్కంఠ రేపుతున్న పరిణామాలు




అటు పూర్తి మెజార్టీ లేదు. ఇటు కాంగ్రెస్ మినహా ఎవరూ కలిసిరావడం లేదు. మరో ఆరుగురు 'సరే' అంటే తప్ప సీఎం కుర్చీ దక్కని పరిస్థితి. ఎమ్మెల్యేలు చీలకుండా అందర్నీ రిసార్ట్?కి తరలించేసింది ఏఐఏడీఎంకే. మరోదారిలో డీఎంకే. వెరసి తమిళ రాజకీయాల్లో ఓనమాలు దిద్దుకున్న టీవీకే అధినేత విజయ్ ఆదిలోనే కఠిన పరీక్ష ఎదుర్కొంటున్నారు. రాజకీయ అనుభవ లేమి ఆయనలో స్పష్టంగా కనిపిస్తుండగా ప్రభుత్వ ఏర్పాటులో మరింత జాప్యం జరుగుతోంది. ప్రజా తీర్పులో మెజార్టీకి కాస్త వెనుకబడిన ఆ పార్టీ అధినేత ఎలాంటి అడుగులు వేయనున్నారు?

తమిళనాడులో రాష్ట్రపతి పాలన విధించాలి- మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి: శ్రీధర్ వెంబు

తమిళనాడులో ముక్కోణ రాజకీయ చదరంగం రసవత్తరంగా మారింది. శరవేగంగా

## 'ఆపరేషన్ సిందూర్' దెబ్బ

ఆర్థికంగా కుదేలైన పాకిస్థాన్




- సైనిక చర్య 'ఆపరేషన్ సిందూర్'తో పాక్ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం
- పెట్టుబడులు, పర్యాటకం, ఎగుమతుల రంగాలు కుదేలు
- భారత్, బంగ్లాదేశ్ వైపు మళ్లుతున్న అంతర్జాతీయ ఆర్డర్లు
- భారీగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం.. మందగించిన జీడీపీ వృద్ధి

పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థను 'ఆపరేషన్ సిందూర్' తీవ్ర సంక్షోభంలోకినెట్టింది. 2025 మే నెలలో - మిగతా 2 లో

## తమిళ రాజకీయాల్లో మా పాత్ర లేదు

బీజేపీ కీలక ప్రకటన




- తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై కొనసాగుతున్న ఉత్కంఠ
- టీవీకే పార్టీకి కాంగ్రెస్ మద్దతు... 113కి పెరిగిన బలం
- అధికారానికి అవసరమైన మెజారిటీకి 5 సీట్ల దూరంలో విజయ్ పార్టీ
- విజయ్‌కు మద్దతిచ్చే ఎమ్మెల్యేల సంఖ్యపై గవర్నర్‌కు అనుమానాలు

తమిళనాడులో నూతన ప్రభుత్వ ఏర్పాటుపై రాజకీయ ఉత్కంఠ కొనసాగుతోంది. ఎన్నికల్లో - మిగతా 2 లో

# రేవంత్ రెడ్డికి కనీస కనికరం లేదు

మొదటిపేజీ తరువాయి – లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో ఇలాంటి పరిస్థితిని తెలంగాణలో ఎప్పుడూ చూడలేదని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హరీశ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నెల రోజులుగా వడ్లను కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. వడ్ల కుప్పల వద్దనే రైతుల గుండెలు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరుగుతున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని, కానీ వాస్తవాలు ఇందుకు విరుద్ధంగా ఉన్నాయని మండిపడ్డారు. నేను వారిలా ఏసీ గదిలో కూర్చుని మాట్లాడటం లేదని విమర్శించారు. రైతుల మధ్య నిల్చుని, వారి గోడు విని మాట్లాడుతున్నానని అన్నారు. కల్లాలలో రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. తేమ పరీక్షకు పదిరోజులు, గోనె సంచులకు వారం రోజులు, కాంటా (తూకం) పెట్టడానికి మరో వారం రోజులు పడుతుందని ఆరోపించారు. మిల్లులకు వెళ్లిన తర్వాత కూడా లారీకి నాలుగైదు బస్తాల వరకు కటింగ్ పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఆందోళనతో ఉన్నారని హరీశ్ రావు అన్నారు. చౌటుప్పల్ మార్కెట్లో వర్షం పడితే కనుక వడ్ల కుప్పలు నీట మునిగే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన కొనుగోళ్లు జరపాలని డిమాండ్ చేశారు. రైతుబంధు, యూరియా, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తరుగు పెడితే తోలు తీస్తామని గతంలో సీఎం చెప్పారని, ఇప్పుడు బస్తాకు రెండు మూడు కిలోల తరుగు తీస్తుంటే ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.

# ఉపరితల ద్రోణి రెండు తెలుగు రాష్ట్రాలకు 3 రోజుల పాటు వర్ష సూచన

మొదటిపేజీ తరువాయి – ఉంది. తెలంగాణ విషయానికి వస్తే... జోగులాంబ గద్వాల, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అకాల వర్షాల నేపథ్యంలో ఉరుములు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయట తిరగవద్దని అధికారులు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ముఖ్యంగా రైతులు తమ కోతకు వచ్చిన పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు కోరారు.

# టీటీడీ పాలకమండలి నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి – నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని మే 1 నుంచి జులై 15 వరకు సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భక్తుల సౌకర్యాల మెరుగుదలకు పెద్దపీట వేస్తూ తిరుమలలోని వరాహస్వామి గెస్ట్ హౌస్-1 అభివృద్ధికి రూ.3.61 కోట్లు, అలిపిరి వద్ద బస్సుల తనిఖీ కోసం శాశ్వత షెడ్ల నిర్మాణానికి రూ.4.25 కోట్లు కేటాయించారు. సర్వదర్శనం క్యూలైన్లలో అదనపు టాయిలెట్ల నిర్మాణం కోసం రూ.4.55 కోట్లకు ఆమోదం తెలిపారు. ప్రముఖ గాయని, పద్మశ్రీ డాక్టర్ శోభరాజును టీటీడీ ఆస్థాన విద్వాంసురాలిగా నియమిస్తూ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా హెల్త్ స్కీం రీయింబర్స్‌మెంట్ పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా దర్శనం, లడ్డూ ప్రసాదం అందించాలని నిర్ణయించారు. ఇతర ఆలయాలకు ధూప, దీప, నైవేద్యం కోసం అందించే ఆర్థిక సహాయాన్ని రూ.5,000 నుంచి రూ. 10,000కు పెంచారు. వీటితో పాటు సత్యసాయి జిల్లా లేపాక్షిలో కల్యాణ మండపం, అమరావతి వెంకటపాలెంలో ఆలయ అభివృద్ధి పనులకు కూడా నిధులు మంజూరు చేశారు.

# అతుకులు లేని జాతీయ జెండాతో అద్భుతం

మొదటిపేజీ తరువాయి – మంత్రి నారా లోకేశ్ అభినందించారు. అశోక చక్రంతో సహా ఎలాంటి అతుకులు లేకుండా ఏక వస్త్రంతో జాతీయ జెండాను రూపొందించి, పలు అంతర్జాతీయ రికార్డులు సాధించినందుకు గాను ఆయనకు ఈ ప్రశంసలు దక్కాయి. బుధవారం సాయంత్రం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సత్యనారాయణ మంత్రి లోకేశ్‌తో భేటీ అయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట వేమవరం గ్రామానికి చెందిన సత్యనారాయణ, తన అరుదైన నైపుణ్యంతో ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ, "తొలుత రాష్ట్ర ప్రభుత్వం ఎగురవేసే 6ఇ12 సైజు జెండాను, తర్వాత ఎర్రకోటపై ఎగురవేసే 8ఇ12 జాతీయ జెండాను తయారు చేశా. ఆంధ్రకు గుర్తింపు రావాలన్న ఆకాంక్షతోనే దేశంలోనే అత్యంత అరుదైన ఏకవస్త్ర చేనేత జాతీయ జెండాను రూపొందించా" అని వివరించారు. చేనేత కళపై తనకున్న మక్కువతో అద్భుతమైన జెండాను రూపొందించిన సత్యనారాయణ కృషిని మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా కొనియాడారు. ఆయన నైపుణ్యం రాష్ట్రానికి గర్వకారణమని ప్రశంసించారు.

# పవన్ కల్యాణ్ చొరవ

మొదటిపేజీ తరువాయి – ఓ మారుమూల గ్రామంలో శిథిలావస్థకు చేరిన శివాలయానికి మహర్దశ పట్టనుంది. పాడేరు నియోజకవర్గంలోని వర్తనపల్లి గ్రామ శివాలయం పునర్నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) రూ. 55 లక్షల నిధులను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళ్తే, గత మార్చి 14న పవన్ కల్యాణ్ పాడేరు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా వర్తనపల్లి గ్రామస్థుల కోరిక మేరకు, సుమారు మూడు దశాబ్దాల క్రితం నిర్మించి శిథిలావస్థకు చేరిన శివాలయాన్ని ఆయన సందర్శించారు. ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలని గ్రామస్థులు కోరగా, టీటీడీ సహకారంతో అభివృద్ధి పనులు చేపడతామని ఆయన అక్కడికక్కడే హామీ ఇచ్చారు. పర్యటన ముగిసిన వెంటనే పవన్ కల్యాణ్ ఈ విషయంపై టీటీడీకి లేఖ రాశారు. ఆయన విజ్ఞప్తి మేరకు టీటీడీ సాంకేతిక బృందం గ్రామంలో పర్యటించి అంచనాలు రూపొందించింది. ఈ నిధులతో శివాలయ పునర్నిర్మాణంతో పాటు సింహవాహనంతో కూడిన అమ్మవారి విగ్రహం, మూషిక వాహనంతో గణపతి, నెమలి వాహనంతో సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు ధ్వజస్తంభం, భక్తులకు బెంచీలు, బోర్ వెల్ తో కూడిన తాగునీటి సౌకర్యం, మైక్ సిస్టమ్ వంటివి కూడా కల్పించనున్నారు. ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు కావడంపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, పాలకమండలి సభ్యులకు, అధికారులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారుపై దాడిని ఖండించిన కేటీఆర్, హరీశ్



మొదటిపేజీ తరువాయి – ఉదంతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దాడిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారుని కూడా బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. ఈ ఘటనను బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్ రావు తీవ్రస్థాయిలో ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి భౌతిక దాడులకు తావులేదని, ఇది అధికార పార్టీ అండతో జరుగుతున్న దుశ్చర్య అని వారు మండిపడ్డారు. ఘటన జరిగిన వెంటనే కౌశిక్ రెడ్డికి కేటీఆర్ ఫోన్ చేసి మాట్లాడారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్న కేటీఆర్... కౌశిక్ రెడ్డితో పాటు అక్కడ ఉన్న పార్టీ కార్యకర్తల భద్రత గురించి ఆరా తీశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి (బండి సంజయ్) ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే, ఆయన అనుచరులు ఇలా బహిరంగంగా దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇది శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఈ ఘటనను 'ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి'గా అభివర్ణించారు. ఎమ్మెల్యే కార్యాలయంపై కర్రలు, రాళ్లతో దాడి చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో గూండాయిజం పెచ్చుమీరుతోందని, పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం సరికాదని హరీశ్ రావు మండిపడ్డారు.

# బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ అభివృద్ధి చెందాలి

మొదటిపేజీ తరువాయి – రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పాలనలో వేగం పెంచి, అభివృద్ధిలో సరికొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేయాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమరావతి సచివాలయంలో గురువారం ప్రారంభమైన రెండు రోజుల 7వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్ ప్రగతికి స్పష్టమైన మార్గసూచీని ఆవిష్కరించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావిస్తూ, "గత పాలకుల నుంచి రూ.9.74 లక్షల కోట్ల అప్పులు, రూ.1.30 లక్షల కోట్ల పెండింగ్ బిల్లులు మనకు వారసత్వంగా సంక్రమించాయి. 94 కేంద్ర ప్రాయోజిత పథకాల నుంచి రూ.10 వేల కోట్లను గత ప్రభుత్వం దారి మళ్లించింది. వారి నిర్వాకం వల్ల రాష్ట్రం గుంతలమయమైన రోడ్లతో విధ్వంసమైంది. అలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి అందరి సహకారంతో గట్టెక్కి, వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టగలిగాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

**అభివృద్ధి, సంపదతోనే సంక్షేమం**

డబ్బులు లేవని చెప్పడం కాదని, వినూత్నంగా ఆలోచించి సంపద సృష్టించడంపై దృష్టి పెట్టాలని సీఎం పిలుపునిచ్చారు. "వెల్ఫేర్, డెవలప్‌మెంట్, వెల్త్ క్రియేషన్ (ఔ-ఐ-ఔజ) అనేది ఒక సైకిల్ లాంటిది. అభివృద్ధి లేకుండా సంపద లేదు. సంపద లేకుండా సంక్షేమం లేదు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు భద్రత, భరోసా కల్పించాం. ఇప్పుడు పారిశ్రామిక ప్రగతి (గ్రా4) ద్వారా ఆర్థిక ప్రమాణాలు పెంచుతున్నాం" అని ఆయన తెలిపారు. 26 కొత్త పారిశ్రామిక విధానాలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీపై నమ్మకాన్ని కల్పించామని అన్నారు. "కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ నడపడం ఒక గర్వకారణంగా భావించేవాళ్లం. ఇప్పుడు అదే సంస్థను ఏపీకి తీసుకురాగలిగాం. రాష్ట్రంలో రోజుకో ఒప్పందం, వారానికో శంకుస్థాపన చేసుకునే స్థాయికి చేరుకున్నాం. ఇప్పటికే రూ.23 లక్షల కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నాం. ఇవి సాకారమైతే 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు ఏపీకి వచ్చాయి. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లోనూ ముందుకు దూసుకెళ్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

**ఫైళ్లు కాదు.. ఫలితాలు కదలాలి**

పాలనలో వేగం, జవాబుదారీతనం అత్యంత కీలకమని సీఎం ఉద్ఘాటించారు. "స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ అనేది కేవలం నినాదానికే పరిమితం కారాదు. 'ఫైల్స్ షుడ్ నాట్ మూవ్... రిజల్ట్స్ షుడ్ మూవ్' (ఫైళ్లు కాదు, ఫలితాలు కదలాలి) అనేదే మన విధానం కావాలి. ప్రజల నుంచి వచ్చిన ఆర్థికేతర ఫిర్యాదులను 100 శాతం పరిష్కరించాల్సిందే" అని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బాగా పనిచేసిన చోట ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తోందని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేయాలని సూచించారు. "ఆఫీస్ చెప్పేది డేటా మాత్రమే, క్షేత్రస్థాయికి వెళ్తేనే అసలు నిజం తెలుస్తుంది (ఆఫీస్ టెల్స్ యూ డేటా... ఫీల్డ్ టెల్స్ యూ ట్రూత్). అందుకే కార్యదర్శులు 3 రోజులు, విభాగాధిపతులు 6 రోజులు, కలెక్టర్లు 8 రోజులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలి" అని ఆయన స్పష్టం చేశారు. జిల్లాల మధ్య అభివృద్ధిలో ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని, ఒక జిల్లాలో అమలు చేసిన ఉత్తమ పద్ధతులను మిగతా జిల్లాల్లోనూ అమలు చేయాలని, ఆయా కలెక్టర్లను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తామని ప్రకటించారు. పబ్లిక్ రిలేషన్స్ ఎంత ముఖ్యమో, పబ్లిక్ డెలివరీ కూడా అంతే ముఖ్యమని గుర్తుచేశారు. ఈ సమావేశంలో మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు.

# తమిళ రాజకీయాల్లో మా పాత్ర లేదు

మొదటిపేజీ తరువాయి – అనూహ్య విజయం సాధించిన నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన పూర్తి మెజారిటీకి దూరంగా నిలిచింది. ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో తమ ప్రమేయం ఏమీ లేదని బీజేపీ స్పష్టం చేసింది. మొత్తం 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. అయితే, టీవీకే 108 స్థానాలనే గెలుచుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీకి చెందిన 5 మంది ఎమ్మెల్యేలు విజయ్‌కు మద్దతు ప్రకటించడంతో ఆ సంఖ్య 113కు చేరింది. మరో ఐదుగురు ఎమ్మెల్యేల మద్దతు కోసం టీవీకే.. వీసీకే, వామపక్షాల వంటి చిన్న పార్టీలతో చర్చలు జరుపుతోంది. ఈ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ విజయ్ గవర్నర్ ఆర్.వి. ఆర్లేకర్‌ను రెండుసార్లు కలిశారు. అయితే, సంకీర్ణ ప్రభుత్వానికి అవసరమైన పూర్తి మద్దతు ఉందని నిరూపించుకోవాలని గవర్నర్ సూచించినట్లు తెలుస్తోంది. మెజారిటీ లేకుండా ప్రభుత్వాన్ని ఎలా నడుపుతారని, మద్దతిచ్చే ఇతర పార్టీల నుంచి స్పష్టమైన హామీలు ఎక్కడని గవర్నర్ విజయ్‌ను ప్రశ్నించినట్లు సమాచారం. దీనికి సమాధానంగా తాను ఫ్లోర్ టెస్ట్‌కు సిద్ధంగా ఉన్నానని విజయ్ గవర్నర్‌కు చెప్పినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నారాయణన్ తిరుపతి పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ... "ఇది మిశ్రమ తీర్పు. టీవీకేకి పూర్తి మెజారిటీ లేదు. వారు తమ మెజారిటీని నిరూపించుకోవాలి. అలా చేస్తే, గవర్నర్ రాజ్యాంగబద్ధంగా వారిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానిస్తారు. ఇందులో ఎలాంటి గందరగోళం లేదు" అని ఆయన తెలిపారు. విజయ్ బీజేపీని వ్యతిరేకిస్తున్నందుకే ఆయనపై ఒత్తిడి తెస్తున్నారన్న ఆరోపణలను నారాయణన్ తిరుపతి ఖండించారు. "ఇది ప్రజాస్వామ్య దేశం. ఇక్కడ ప్రతీది ప్రజాస్వామ్యబద్ధంగానే జరుగుతుంది. ఇలాంటి ఆరోపణలు కేవలం రాజకీయ వాక్చాతుర్యం మాత్రమే" అని ఆయన స్పష్టం చేశారు. దీంతో మిగిలిన ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టడంపైనే విజయ్ ప్రభుత్వ

# 'ఆపరేషన్ సిందూర్' దెబ్బ

మొదటిపేజీ తరువాయి – చేపట్టిన ఈ చర్య కారణంగా పెట్టుబడులు, పర్యాటకం, విమానయానం, ఎగుమతుల రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని గ్రీస్‌కు చెందిన 'గ్రీస్ సిటీ టైమ్స్' అనే మీడియా సంస్థ తన నివేదికలో వెల్లడించింది. ఈ ఆపరేషన్ కారణంగా పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం పెరిగి, ఆర్థిక వృద్ధి మందగించి, ఇప్పటికే బలహీనంగా ఉన్న ఆర్థిక పునాదులు మరింత క్షీణించాయని నివేదిక విశ్లేషించింది. అధిక అప్పులు, విదేశీ మారకద్రవ్య నిల్వల కొరత, అంతర్జాతీయ సహాయంపై ఆధారపడటం వంటి సమస్యలతో ఇప్పటికే సతమతమవుతున్న పాక్ ఆర్థిక వ్యవస్థపై 'ఆపరేషన్ సిందూర్' మరింత భారాన్ని మోపింది. గత మూడేళ్లుగా ఆ దేశ జీడీపీ వృద్ధి సగటున 3 శాతం వద్దే స్తబ్దుగా ఉందని, పారిశ్రామిక ప్రగతి మందగించిందని నివేదిక గుర్తుచేసింది. ఈ సైనిక చర్యతో దేశంలో అనిశ్చితి పెరిగి, పెట్టుబడిదారులు వెనక్కి తగ్గారు. దీంతో వారు 'వేచి చూసే ధోరణి' అవలంబించగా.. బీమా, రుణ వ్యయాలు పెరిగాయి. ఈ సైనిక చర్య ప్రత్యక్ష ప్రభావం పర్యాటక రంగంపై పడింది. అంతర్జాతీయ పర్యాటకులు తమ పర్యటనలను రద్దు చేసుకోవడంతో హోటళ్లు, రెస్టారెంట్లు, టూర్ ఆపరేటర్లు, పర్యాటకంపై ఆధారపడిన స్థానిక వర్గాలు తీవ్రంగా నష్టపోయాయి. మరోవైపు, విమానయాన రంగం కూడా తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొంది. విమాన సర్వీసులకు అంతరాయం కలగడంతో ఎయిర్‌లైన్స్‌తో పాటు ఎగుమతిదారులు, దిగుమతిదారులు, ప్రయాణికులపై వ్యయభారం పెరిగింది. ముఖ్యంగా టెక్స్‌టైల్స్, ఫార్మాస్యూటికల్స్, త్వరగా పాడైపోయే వస్తువుల ఎగుమతులు ఆలస్యం కావడంతో వాణిజ్య రంగం దెబ్బతింది. ఈ పరిణామాల నేపథ్యంలో అంతర్జాతీయ కొనుగోలుదారులు పాకిస్థాన్‌కు బదులుగా బంగ్లాదేశ్, వియత్నాం, భారత్ వంటి దేశాల నుంచి వస్తువులను కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారని నివేదిక పేర్కొంది. 'ఆపరేషన్ సిందూర్' కారణంగా పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం కూడా ప్రమాదకర స్థాయిలో పెరుగుతోంది. 2025లో 4.5 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం, 2026లో 7.2 శాతానికి, 2027 నాటికి 8.4 శాతానికి చేరుకుంటుందని ఈ నివేదిక అంచనా వేసింది. మొత్తంమీద, ఈ సైనిక చర్య పాకిస్థాన్‌కు కోలుకోలేని ఆర్థిక నష్టాన్ని మిగిల్చిందని స్పష్టమవుతోంది.

# సీఎం కుర్చీకి దారేది?

మొదటిపేజీ తరువాయి – మారుతున్న పరిణామాలు క్షణక్షణం ఉత్కంఠ రేపుతున్నాయి. "టీవీకే అధికారంలోకి వస్తుందా? విజయ్ సీఎం పగ్గాలను చేపడతారా?" చివరి క్షణంలో పరిస్థితులు తారుమారవుతాయా? అని తమిళులు మాత్రమే కాదు! యావత్ దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న తరుణమిది. అన్నీ అనుకూలిస్తే గురువారమే (ఈ నెల 7న) చెన్నైలోని నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని టీవీకే అధినేత విజయ్ భావించారు. దక్షిణాదిలోనే అత్యధికంగా (కర్ణాటక 224) 234స్థానాలు కలిగిన తమిళనాడులో టీవీకే పార్టీ 107 స్థానాలు (విజయ్ రెండింట పోటీ) దక్కించుకుంది. ప్రభుత్వ ఏర్పాటుకు 118మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం కాగా, ఏపార్టీకీ పూర్తి మెజార్టీ దక్కని పరిస్థితి. డీఎంకే కూటమి73, ఏఐఏడీఎంకే కూటమి 53స్థానాల్లో విజయం సాధించాయి. ఈ నేపథ్యంలో 107 మంది ఎమ్మెల్యేల సంఖ్యా బలంతో ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ ముందుకువచ్చి ముందుగా ఈ నెల 6న గవర్నర్ రాజేంద్ర అర్లేకర్?ను కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తిరిగి గురువారం మరో సారి గవర్నర్?ను కలవగా ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన పూర్తి మెజార్టీతో రావాలని సూచించినట్లు సమాచారం.

**విజయ్ ప్రయత్నాలు ఎలా ఉన్నాయి?**

టీవీకే అధినేత విజయ్ ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మద్దతు కూడగట్టడంతో పాటు ఇప్పటికే గవర్నర్?ను రెండు సార్లు కలిశారు. డీఎంకే కూటమి నుంచి వైదొలిగిన కాంగ్రెస్ తన ఐదుగురు ఎమ్మెల్యేల మద్దతు ఇస్తామని ప్రకటించడం తెలిసిందే. ఈ క్రమంలో సీపీఐ, సీపీఎం, వీసీకే మద్దతు కోరుతూ విజయ్ లేఖ రాశారు. కాగా, ప్రభుత్వ ఏర్పాటుకు ఎవరెవరు మద్దతు ఇస్తున్నారు? మెజార్టీ నిరూపించుకోగలరా? ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే గద్దె దించగలరని హామీ ఇవ్వగలరా? అని తనను కలిసిన విజయ్?ని గవర్నర్ అడిగినట్లు సమాచారం.

**ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలు సేఫ్!**

తమిళనాడు ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలంతా పుదుచ్చేరిలోని స్టార్ హోటల్?కి తరలివెళ్లారు. మద్దతు కోసం టీవీకే పార్టీ నేతలు సంప్రదించే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందు జాగ్రత్తగా ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలందరికీ స్టార్ హోటల్‌లో వసతి కల్పించారు. ఈ క్రమంలో ఆ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ మంత్రి సెమ్మలై మాట్లాడుతూ తమ అధినేత ఎడప్పాడి పళనిస్వామి 'కింగ్ మేకర్' కాదు ఆయన ఎప్పటికీ 'కింగ్' గానే ఉంటారు" అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

**గళమెత్తిన సినీ ప్రముఖులు**

ఇదిలా ఉండగా ప్రభుత్వ ఏర్పాటులో జాప్యంపై సినీ, రాజకీయ ప్రముఖులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. విజయ్ అసెంబ్లీ వేదికగా తన బలాన్ని నిరూపించుకునే హక్కు ఆయనకు ఉందని ప్రకాశ్ రాజ్ ట్వీట్ చేశారు. టీవీకే పార్టీ గెలిచినా ప్రభుత్వం ఏర్పాటు దిశగా అడుగులు పడకపోవడం ప్రజాతీర్పును అగౌరవపరచడమేనని పేర్కొంటూ గవర్నర్ తీరుపై కమల్ హాసన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గెలిచిన ఎమ్మెల్యేలు ఇప్పటి వరకూ ప్రమాణ స్వీకారం కూడా చేయలేదని, ఇది రాష్ట్రానికి జరిగిన అవమానమని అభివర్ణించారు. "విజయ్?కు అవకాశం ఎందుకు ఇవ్వవడం లేదు? ప్రజా తీర్పుపై గౌరవం ఇదేనా? ప్రాథమిక హక్కులు రాజకీయ నాయకులకే కాదు, తమిళులకు కూడా తెలుసు" అంటూ నటుడు విశాల్ పేర్కొన్నారు.

# కేటీఆర్ పై క్రిమినల్ కేసు నమోదు



మొదటిపేజీ తరువాయి – వ్యాఖ్యలు ఇప్పుడు చట్టపరమైన చిక్కులకు దారితీశాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలను ఉద్దేశించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయని కాంగ్రెస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి తదితరుల ఫిర్యాదు మేరకు సుబేదారి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కేటీఆర్‌పై బీఎన్ఎస్ (దీచీా) యాక్ట్‌లోని సెక్షన్ 504 (శాంతి భంగం కలిగించేలా ఉద్దేశపూర్వకంగా అవమానించడం), సెక్షన్ 505 (ప్రజా విద్వేషాన్ని ప్రేరేపించే ప్రకటనలు చేయడం) కింద కేసులు నమోదు చేశారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయం, వాహనాలపై బీజేపీ శ్రేణుల దాడులను మాజీ మంత్రి కేటీఆర్ ఖండించారు. పట్టపగలు గూండాల్లా వచ్చి.. వాహనాలు, ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అంటూ వ్యాఖ్యానించారు. కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ శ్రేణులు దాడి చేయడంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. దాడులను తీవ్రంగా ఖండించారు. పట్టపగలు గూండాల్లా వచ్చి వాహనాలు, ఆఫీసుపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొల్పుతున్నారంటూ బండి సంజయ్‌పై మాజీ మంత్రి ఫైర్ అయ్యారు.

**కేటీఆర్ ట్వీట్..**

'ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డితో పాటు కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరుల హేయమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. దాడి జరిగిన వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో మాట్లాడాం. పట్టపగలు గుండాల మాదిరిగా క్యాంపు కార్యాలయంలోకి ప్రవేశించి వాహనాలను, ఆఫీసును ధ్వంసం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య. కళ్లముందే ఇంత అరాచకం సృష్టిస్తున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూడటం సిగ్గుచేటు. సీఎం రేవంత్‌కు బీ-టీంగా మారిన బండి సంజయ్.. బీఆర్ఎస్ నేతలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేకే ఈ పిరికిపంద చర్యలకు ఉసిగొలుపుతున్నారు. ప్రతిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఫల్యాన్ని కప్పిపుచ్చేందుకు కుప్పిగంతులు వేయడం తప్ప కరీంనగర్ ప్రజలకు బండి సంజయ్ చేసిందేమీ లేదు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉండి తన అనుచరులతోనే శాంతి భద్రతలను దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# 1న సర్వసభ్య సమావేశం

**జి.మాడుగుల, మే 07 (అఖండ భూమి న్యూస్):** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ లోంబోరి అప్పల రాజు అధ్యక్షతన ఈ నెల 11 న మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్టు ఎంపిడిఓ డేవిడ్ రాజు తెలిపారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు ఈ సమావేశం కు శాఖ పరమైన వివరాలతో తప్పక హాజరు కావాలని,ఆయన సూచించారు. ఎవ్వరు సమావేశానికి తప్పరదని ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పాటు ఉంటుందని ఎంపిడిఓ డేవిడ్ రాజు తెలిపారు.

# హెల్మెట్ లేకుంటే ఫైన్ కాదు..హెల్మెట్‌నే కొనిపించిన ట్రాఫిక్ పోలీసులు





**కాకినాడ, మే 07 (అఖండ భూమి న్యూస్):**"హెల్మెట్ ధరించండి-ప్రాణాలను కాపాడుకోండి" అనే నినాదంతో కాకినాడ ట్రాఫిక్ పోలీసులు వినూత్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాల మేరకు గురువారం టౌన్ హాల్ సెంటర్‌లో ట్రాఫిక్-1 సిఐ ఎన్ రమేష్,టీఆర్ఎస్ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు రూ.1,000 జరిమానా విధించాల్సిన చోట,వారికి కొత్త హెల్మెట్లు కొనిపించి స్వయంగా ధరింపజేసి ప్రయాణించేలా చైతన్యం కల్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు ట్రిపుల్ రైడింగ్,సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,మైనర్ల చేత వాహనాలు నడపించడం వంటి ప్రమాదకర చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని హెచ్చరించారు.హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రమాదాల్లో ప్రాణనష్టం అధికంగా జరుగుతోందని తెలిపారు.అలాగే బైక్ స్టంట్స్, రాష్ అండ్ నెగ్లిజెంట్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని,రెడ్ సిగ్నల్ పడినప్పుడు స్టాప్ లైన్ వెనుకనే వాహనాలు నిలపాలని సూచించారు.కాకినాడలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నిబంధనలు ఉల్లంఘిస్తే ఆటోమేటిక్ ఫైన్ జనరేషన్ సిస్టమ్ ద్వారా ఈ-చలానాలు జారీ అవుతాయని తెలిపారు.

## అల్లూరి సీతారామరాజుకి ఘన నివాళులు అర్పించిన

నర్సీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జ్ సూర్యచంద్ర




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మే 07 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మాధవ్ నగరం గ్రామంలో గురువారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం ఇన్చార్జ్ మరియు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూరి చంద్ర అల్లూరి సీతారామరాజు విగ్రహానికి కూటమి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు దేశం కోసం అతి చిన్న వయసులోనే బ్రిటిష్ వాదులపై పోరాటం చేసి దేశం కోసం దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుని స్మరించుకోవడం ఎంతైనా అవసరమని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేయాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి రేగటి మంగా మాధవ్ నగరం టిడిపి మాజీ ఎంపీటీసీ శివలంక మల్లేశ్వరరావు జనసేన పార్టీ మాధవనగరం అధ్యక్షులు గుడివాడ కృష్ణ బొడ్డు ప్రవీణ్ దివానం టిడిపి సీనియర్ నాయకులు గోవిందు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఏజీపీగా ఈవూరి బ్రహ్మనందం నియామకం



**చిలకలూరిపేట మే 07 (అఖండ భూమి న్యూస్):** అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు ఏజిపి గా పట్టణానికి చెందిన ఈవూరి బ్రహ్మనందం నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన మాజీ మంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు, అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ లాయర్‌గా తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని ఈ సందర్భంగా బ్రహ్మనందం పేర్కొన్నారు.

# తిరుమల గోశాలలకు జగ్గంపేట నుండి 160 లారీల ఎండు గడ్డి తరలింపు

రేపు మధ్యాహ్నం 3 గంటలకు జగ్గంపేట నుండి ప్రారంభం : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 07 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నుండి తిరుమల తిరుపతి దేవస్థానం గోశాలలకు 160 లారీల ఎండు గడ్డిని రేపు అనగా 08-05-2026 శుక్రవారం తరలించనున్నట్లు జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ తెలిపారు.

**కార్యక్రమ వివరాలు:**

- తేదీ: 08-05-2026, శుక్రవారం
- సమయం: మధ్యాహ్నం 3:00 గంటలకు
- ప్రదేశం: జగ్గంపేట గోకవరం రోడ్ లోని కాపు కళ్యాణ మండపం వద్ద నుండి
- **ముఖ్య అతిథి:** కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి, ధర్మ ప్రచారకులు శ్రీ పరిపూర్ణానంద సరస్వతి స్వామిజీ

ఈ సందర్భంగా స్వామిజీ వారు గోపూజ నిర్వహించి, జెండా ఊపి 160 లారీలను తిరుమలకు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. గోసేవ గొప్ప వరంగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల భక్తులు, హిందూ ధర్మ పరిరక్షణ కార్యకర్తలు, హిందూ బంధువులు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు.

# నాతవరం పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాల పరిశీలన




**నాతవరం మే 07 (అఖండ భూమి న్యూస్):** నాతవరం పంచాయతీలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను మండల పరిషత్ ఏఓ పీ.పార్థసారథి గురువారం పరిశీలించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలువలు, చెత్త సేకరణ కేంద్రాలను సందర్శించి పారిశుధ్య పరిస్థితులను సమీక్షించారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలు సహకరించాలని సూచించారు. స్వచ్ఛత కార్యక్రమాలు నిరంతరం కొనసాగించేలా ఆదేశించారు. కాలువల్లో మురుగు నిల్వ లేకుండా చూడాలని, తాగునీటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన గ్రామాన్ని ఆదర్శవంతమైన పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత కంటి" వైద్య శిబిరంలో 19 మం దికి ఆపరేషన్లు !





**పత్తికొండ మే 07 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు మరియు యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచి త కంటి వైద్య శిబిరంలో 19 మందికి కం టి ఆపరేషన్లు జరిగాయని ఆసుపత్రి ని ర్వాహకులు అరులు తెలిపారు.గురువా రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జ రుగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం యందు వైద్య పరీక్షల అనంతరం ఆప రేషన్లు చేయించుకున్న వారికి సలహా లు,సూచనలు అందించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగళూ రు చిట్టెం హనుమాన్ ప్రసాద్,చెన్నై శం కర నేత్రాలయ ఆసుపత్రి సహకారంతో అత్యాధునిక పరికరాలతో ఎనిమిది రో జుల నుండి కంటి వైద్య పరీక్షలు మరి యు నాలుగు రోజుల నుండి కంటి ఆప రేషన్లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నా రు.అనంతరం పత్తికొండ ఎస్బిఐ చీఫ్ మేనేజర్ జానకిరామయ్య అన్నదానం మరియు తుగ్గలి మాజీ ఎంపీపీ గురు స్వామి మజ్జిగ పంపిణీ చేశారు.అనం తరం వారు మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంతాలలో ఉచిత కంటి వైద్య పరీక్ష లు,ఆపరేషన్లు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదాపు 75 మం దికి వైద్య పరీక్షలు నిర్వహించారని యు వ స్పందన సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి వీరేశ ప్ప,యువ స్పందన సొసైటీ అధ్యక్ష, ఉ పాధ్యక్షులు సురేంద్ర,లక్ష్మన్న,సెక్రటరీ నా గరాజు,సభ్యులు మధు,రమేష్,గిరి,రా జేశ్వరి,వాలంటీర్లు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.నేడు ఆపరేషన్లు మాత్రమే.గత వారం రోజులుగా వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి మా త్రమే శుక్రవారం ఆపరేషన్లు జరుగుతా యని పూర్వ విద్యార్థి వీరేశప్ప,యువ స్పందన సభ్యులు సురేంద్ర,లక్ష్మన్న, నా గరాజు తెలిపారు.ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ.గురువారంతో ఓపి ముగిసిందని,ఎనిమిది రోజులుగా వైద్య పరీక్షలు అనంతరం,ఆపరేషన్లు చేయిం చుకొని వారికి శు క్రవారం ఆపరేషన్లు చే స్తామని,అనంతరం శనివారం సమావే శం ఉంటుందని వివరించారు.గత ఎని మిది రోజులుగా ఆపరేషన్లు చేయించు కున్న వారు ప్రతి ఒక్కరు కూడా శనివా రం ఉదయం 9 గంటలకు పత్తికొండ ప్ర భుత్వ జూనియర్ కళాశాలకు రావాలని వారు కోరారు.

# లోకేశ్ వినూత్న సంస్కరణలే ఉత్తమ ఫలితాలకు బీజం వేశాయి : ప్రత్తిపాటి

100 రోజుల ప్రత్యేక అకడమిక్ ప్రోగ్రామ్ తో ప్రభుత్వ విద్యార్థులకు మంచి మార్కులు

'పది' ఫలితాల్లో బెస్ట్ రిజల్ట్స్ సాధించిన విద్యార్థుల్ని, వారి తల్లిదండ్రుల్ని సన్మానించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట మే 07 (అఖండ భూమి న్యూస్):** మట్టిలో మాణిక్యాలైన పేద, మధ్యతరగతి విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సత్సంకల్పాన్ని నిజం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర సిబ్బందిని ఎంత అభినందించినా తక్కువేనని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. ఇటీవల వెలువడిన పది ఫలితాల్లో పట్టణంలోని బీ.ఆర్.ఐ.జీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంపై ప్రత్తిపాటి హర్షం వ్యక్తంచేశారు. మంచి మార్కులు సాధించిన పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు.. ఉపాధ్యాయులు.. బోధనేతర సిబ్బందిని ప్రత్తిపాటి గురువారం ఘనంగా సన్మానించారు. పట్టణ టాపర్ గా నిలిచిన విద్యార్థిని దేవిశ్రీని, చిన్నారి తల్లిదండ్రులు కుమ్మరిగుంట భవాని, మస్తాన్ వలీలను అభినందించిన ప్రత్తిపాటి, వారిని, మరికొందరు విద్యార్థుల్ని ప్రత్యేకంగా సన్మానించారు.



**లోకేశ్ ప్రవేశపెట్టిన 100 రోజుల అకడమిక్ ప్రోగ్రామ్ వల్లే అద్భుత ఫలితాలు**

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... విద్యాధికుడు.. యువకుడు.. గొప్ప మేధస్సు కలిగిన నాయకుడు అయిన లోకేశ్ విద్యాశాఖలో ప్రవేశపెట్టిన వినూత్న సంస్కరణలే కనీవినీ ఎరుగని ఉత్తమ ఫలితాలకు బీజం వేశాయన్నారు. 'పది'లో మంచి మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఫొటోలతో పత్రికల్లో, ప్రసారమాధ్యమాల్లో అభినందన సందేశాలు వేయడం ద్వారా కూటమి ప్రభుత్వం దేశ విద్యావ్యవస్థకే మార్గదర్శిగా నిలిచిందన్నారు.



మంత్రి లోకేశ్ ప్రవేశపెట్టిన 100 రోజుల అకడమిక్ ప్రోగ్రామ్, నిరంతర అంచనా, డేటా ఆధారిత ప్రత్యేక పర్యవేక్షణ వల్లే ప్రభుత్వ పాఠశాలలు ఈ ఏడాది ఫలితాల్లో కార్పొరేట్ స్కూళ్లను తలదన్నాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పండరీపురంలోని మున్సిపల్ హైస్కూల్ కు చెందిన పదిమంది విద్యార్థులు పదో తరగతిలో మంచి మార్కులు సాధించి, చిలకలూరిపేట పట్టణానికే గర్వకారణంగా నిలిచారన్నారు. వారి ప్రతిభకు కారకులైన ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు గ్రంథాలయ సంస్థ చైర్మన్ వందన దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది పడాల వెంకట సుబ్బారావు



**యానం మే 07 (అఖండ భూమి న్యూస్):** గడచిన ఎన్నికలలో విజయం సాధించిన ఎన్.డి.ఎ ప్రభుత్వం యానాం పునరుజ్జీవన దిశగా ఒక విజన్ గా పరిపాలన యానం నియోజకవర్గం ప్రజలకు అందించాలని మన ప్రజాస్వామ్యంలో ఒక భాగస్వామిగా మరియు న్యాయవాదిగా కొత్తగా ఎన్నికైన ప్రభుత్వానికి నేను ఈ సమగ్ర సంస్కరణల ఎజెండాను సమర్పిస్తున్నానని ప్రజల సంక్షేమం కోసం రాజ్యాంగం నిర్దేశించిన సామాజిక క్రమాన్ని అనుసరించి గత కొన్నేళ్లుగా క్షీణించిన వ్యవస్థలను పునరుద్ధరించడానికి ఈ క్రింది భవిష్యత్తు-సిద్ధం వ్యూహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నానని, ×. ప్రజా-ఆరోగ్యం మరియు మౌలిక సదుపాయాల పునరుద్ధరణ ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు మరియు ఆరోగ్యం ప్రాథమిక స్తంభాలు.జిప్మర్ యానాం ఆధునీకరణ జిప్మర్ పూర్తిస్థాయిలో 24/7 పనిచేసే విధంగా ఉండాలని దీనికోసం వైద్యులు మరియు సిబ్బంది నియామకాల్లో సెంట్రల్ సర్వీస్ రిక్రూట్‌మెంట్' విధానాన్ని అనుసరించాలని తద్వారా పారదర్శకత మరియు నాణ్యత పెరుగుతాయని, మౌలిక సదుపాయాల పూర్తి యానాం రోడ్ల పునరుద్ధరణకు ఒక ప్రత్యేక కార్యాచరణ అవసరమని నిలిచిపోయిన ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసి ప్రజాధనం వృథా కాకుండా చూడాలని,స్వచ్ఛమైన తాగునీరు ప్రతీఇంటికీ నీటిని అందించడానికి ఐ.ఓ.టి (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్)ఆధారిత సాంకేతికతను మరియు ఆధునిక వడపోత పద్ధతులను ఉపయోగించాలని, ఆర్థిక పునరుద్ధరణ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎ.ఐ ద్వారా పనిచేసే పరిశ్రమలు, ఉన్న పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోకుండా యానాంను ఒక సాంకేతిక కేంద్రంగా మార్చాలని,ఎ.ఐ అనుసంధానం సంప్రదాయ పరిశ్రమలతో పాటు ఐ.టీ ఆధారిత సేవలను(×మా) ఐ.టి.ఇ.ఎస్ ప్రోత్సహించాలని, ప్రస్తుత పారిశ్రామిక వ్యవస్థలో ఎ.ఐ ని చేర్చడం ద్వారా యువ పారిశ్రామికవేత్తలను ఆకర్షించవచ్చునని, యూజర్ ఛార్జీల నియంత్రణ కోసం విద్యుత్ ప్రజలపై భారంగా మారిన అధిక యూజర్ ఛార్జీలను తగ్గించడానికి తక్షణమే రెగ్యులేటరీ ఆడిట్ నిర్వహించి వాటిని సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలని మానవ వనరులు బంధుప్రీతి కంటే ప్రతిభకే ప్రాధాన్యత బ్యాక్ డోర్ నియామకాల వల్ల ప్రతిభావంతులైన నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, డిజిటల్ రిక్రూట్‌మెంట్ ప్రభుత్వ నియామకాలన్నీ ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా జరగాలని, ఎడ్యుకేషన్ 4.0 పాఠశాలల్లో ఎ.ఐ ఆధారిత విద్యాబోధన ప్రవేశపెట్టాలని యువతకు ఉపాధి కల్పించే నైపుణ్య శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పరిపాలనా పారదర్శకత మరియు ప్రాంతీయ సమగ్రత బదిలీల వ్యవస్థ మరియు నిఘా అవినీతిని అంతం చేయడానికి అధికారులకు నిర్ణీత కాలపరిమితితో కూడిన బదిలీల విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని అలాగే ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో హై-డెఫినిషన్ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి డిజిటల్ నిఘా ద్వారా అవినీతిని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని, యానాం అస్తిత్వ పరిరక్షణ యానాంను పొరుగు రాష్ట్రాల్లో విలీనం చేసే ఎటువంటి ప్రతిపాదనలనైనా ప్రభుత్వం మరియు పార్టీలకాతీతంగా నాయకులు అందరూ గట్టిగా వ్యతిరేకించాలని యానాం యొక్క భౌగోళిక మరియు చారిత్రక ప్రాముఖ్యతను కాపాడుతూ పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతంలో ప్రత్యేక విభాగంగానే దాని అస్తిత్వాన్ని కొనసాగించాలని యానాం యొక్క ప్రత్యేక భౌగోళిక పరిస్థితి మరియు చారిత్రక నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని యానాం (ఖు) ప్రత్యేక కేంద్రపాలిత ప్రాంతంగా ఉంచడం ద్వారా (అప్పుడే కాబోయే ముఖ్యమంత్రి శ్రీ రంగస్వామి రాష్ట్ర హోదా తీసుకొని రావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ఈరోజు సాక్షి దినపత్రికలో వార్త కూడా వచ్చింది) మాత్రమే పౌరుల హక్కులను మరియు అభివృద్ధి అవసరాలను రక్షించగలమని, సామాజిక న్యాయం మరియు గృహ నిర్మాణం పేదలకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీని డిజిటల్ మ్యాపింగ్ ద్వారా పారదర్శకంగా నిర్వహించాలని అర్హులైన ప్రతి పేదవాడికి లబ్ధి చేకూరేలా చూడాలని, మన ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం గెలిచిన వారితో పాటు ఓడిన నాయకులకు కూడా ప్రజల సమస్యలకోసం పోరాడే బాధ్యత ఉంటుందని పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల సంక్షేమం ఆరోగ్యం మరియు అభివృద్ధి కోసం కృషిచేయడమే నిజమైన నాయకత్వమని రాజకీయావసరాలకు అతీతంగా పారదర్శకత సాంకేతికత మరియు పట్టుదలతో కూడిన పాలనద్వారా యానాంను అభివృద్ధి పథంలో నడిపించాలని ఈ సందర్భంగా న్యాయవాది పడాల వెంకట సుబ్బారావు తెలిపారు.

# అవినీతి.. దోపిడీ తప్ప వైసీపీ ఐదేళ్లు ప్రజలకు ఏం చేసింది? : ప్రత్తిపాటి

రాజకీయ ఉనికి కోసమే ఆ పార్టీ నేతలు చంద్రబాబు, కూటమిప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు.

బేరాలు కుదరక బైపాస్ నిర్మాణాన్ని రెండేళ్లు వాయిదా వేసి, అమాయకుల మరణాలకు కారకులయ్యారు.

టీడీపీకి పేరొస్తుందని ముస్లిం బాలికల పాఠశాల నిర్మాణాన్ని అడ్డుకున్నారు.

టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన నిధుల్ని దారిమళ్లించి... అభివృద్ధిని అటకెక్కించారు.

ప్రజలకు రోజూ శుభ్రమైన మంచినీళ్లు కూడా ఇవ్వలేని అసమర్థులుగా మిగిలారు.

కూటమి ప్రభుత్వంలో నిత్యం అభివృద్ధి... సంక్షేమమే.

నిధుల సమస్య తప్ప.. ప్రభుత్వ స్పందనలో ఎలాంటి తాత్సారం లేదు.

రూ.20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట మే 07 (అఖండ భూమి న్యూస్):** గెలిపించిన ప్రజల్ని తమ దోపిడీ వనరులుగా మార్చుకొని, ఐదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేసిన వారు నిస్సిగ్గుగా, కూటమిప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై విమర్శలు చేస్తున్నారని, గత పాలకుల పాపాల్ని ప్రజలు అంత తేలిగ్గా మరువరని శాసనసభ్యులు, టీడీపీ జోనల్ కో ఆర్డినేటర్ ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. గురువారం ఆయన పట్టణంలోని బ్యాంకు కాలనీలో రూ.20 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

**ప్రజలు మాజీ అవినీతిమంత్రిని కడిగి పారేస్తున్నారు**

అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్ని పట్టించుకోని వారు.. నేడు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని, నియోజకవర్గాన్ని ఐదేళ్లపాటు గాలికొదిలేసిన వారు ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వచ్చి మాట్లాడతున్నారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. కమీషన్ల బేరం కుదరలేదనే టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన బైపాస్ నిర్మాణాన్ని మాజీ అవినీతి మంత్రి రెండేళ్లు వాయిదా వేశారన్నారు. ఐదేళ్లు వైసీపీ చేసిన పాపాల్ని ప్రజలు అంత తేలిగ్గా మర్చిపోరని, ఆ పార్టీని ఎప్పటికీ క్షమించరన్నారు. అధికారంలో ఉన్నప్పుడు నువ్వేం వెలగబెట్టావమ్మా అని నియోజకవర్గ ప్రజలు మాజీ అవినీతిమంత్రిని కడిగిపారేస్తున్నారని, ఆ అవమానభారం, అక్కసుతోనే వారు కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో నియోజకవర్గానికి మంజూరైన నిధుల్ని దారిమళ్లించారని, నియోజకవర్గ అభివృద్ధిని, ప్రజల సమస్యల్ని పూర్తిగా విస్మరించారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. బైపాస్ నిర్మాణాన్ని ఆలస్యం చేసినందుకు అమాయకులు బలైపోయారన్నారు. చివరకు ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు కూడా ప్రతిరోజూ అందించలేకపోయారన్నారు. అలాంటి వారు తమ ఉనికికోసం పనిచేసే ప్రభుత్వంపై, ప్రజా రాజధానిపై, అభివృద్ధి పనులపై విమర్శలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని, వారికి ప్రజలే సరైన సమాధానం చెబుతారని ప్రత్తిపాటి తెలిపారు. నియోజకవర్గంలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప, గత ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు.

**రూ. 7 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం..**

పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడా రోడ్లు, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్టు ప్రత్తిపాటి చెప్పారు. రూ.7కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, త్వరలోనే మరో రూ.5కోట్ల పనులకు టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. పట్టణంలో కొత్త చేపల మార్కెట్ నిర్మిస్తున్నామని, పాత ప్రభుత్వాసుపత్రిని ఆధునీకరించి ప్రజా వైద్యశాలగా మార్చినట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేసి, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు మంజూరైన ముస్లిం బాలికల పాఠశాల నిర్మాణాన్ని కూడా గతపాలకులు రాజకీయ ప్రయోజనాలకోసం నిలిపివేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. పనిచేసే నాయకులుంటే ప్రజలు ఎప్పుడూ సంతోషంగానే ఉంటారన్నారు. పట్టణంలో కొన్నిచోట్ల ఆకతాయిలు వీధిలైట్లు పగలగొడుతున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయాలు, పార్టీలకు అతీతంగా ప్రజలు కోరిన పనులు చేయడంలో కూటమిప్రభుత్వం ఎంతో పారదర్శకంగా వ్యవహరిస్తోందన్నారు. నిధుల కొరత వల్ల ప్రజల అవసరాలు తీర్చడంలో కొంత జాప్యం జరుగుతోంది కానీ, ప్రభుత్వ స్పందనలో ఎలాంటి తాత్సారం లేదని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, ముల్లా కరీముల్లా, అమరా రమాదేవి, మున్సిపల్ డిఈ అబ్దుల్ రహీం , మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 08-05-2026

# వాకర్స్ క్లబ్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆర్ఓ ప్లాంట్, కూలింగ్ ఫ్రిడ్జ్ ప్రారంభం





**జగ్గంపేట, కాకినాడ జిల్లా, ప్రతినిధి శ్రీనివాస్ మే 07 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట ఆర్.టి.సి. బస్ కాంప్లెక్స్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం వాకర్స్ హెల్త్ క్లబ్ జగ్గంపేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధి చేసిన చల్లని త్రాగునీటి ఆర్ఓ ప్లాంట్, కూలింగ్ ఫ్రిడ్జ్‌ను జగ్గంపేట శాసనసభ్యులు టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ, వాకర్స్ హెల్త్ క్లబ్ సభ్యులు నడక ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ తోటివారిని కూడా ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. సమాజ సేవలో కూడా ముందుండటం అభినందనీయమని అన్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటుకు మానేపల్లి వీర కుమారి, పృధ్వీ కృష్ణ జ్ఞాపకార్థం వాకర్ మానేపల్లి వెంకటేశ్వరరావు రూ. లక్ష విరాళం అందించారు. దాతను ఎమ్మెల్యే నెహ్రూ దుశ్శాలువాతో సత్కరించారు. డిస్ట్రిక్ట్ 103 గవర్నర్ తోలేటి సూర్యనారాయణ మాట్లాడుతూ, వాకర్స్ హెల్త్ క్లబ్ జగ్గంపేట స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రజతోత్సవ కానుకగా ఈ ప్లాంట్ ఏర్పాటు చేశామని తెలిపారు. వాకర్స్ ఇంటర్నేషనల్ 40వ వార్షికోత్సవం తన హయాంలో రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఏలేశ్వరం డిపో మేనేజర్ జి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, నిత్యం వేలాది మంది ప్రయాణించే జగ్గంపేట కాంప్లెక్స్‌లో చల్లని శుద్ధి నీటిని అందించడం వాకర్స్ క్లబ్ సేవా నిరతికి నిదర్శనమని అన్నారు. సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ గవర్నర్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు,జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాంద్రంగి రాంబాబు, క్లబ్ అధ్యక్షులు పొట్టి వీర్రాజు, క్యాబినెట్ సెక్రటరీ ఎం. మల్లేశ్వరరావు, కోశాధికారి వెత్సా నాగ సత్య, బులెటిన్ ఎడిటర్ ముమ్మిడివరపు సురేష్, కార్యదర్శి మానేపల్లి సతీష్, కోశాధికారి ఎన్. శ్రీనివాస్, సీనియర్ వాకర్స్ చంద్రమౌళి వెంకట శాస్త్రి, సువార్త పాల్, ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె.రుక్మిణీ దేవి, కొత్త నాగ పండు, మానేపల్లి వీర్రాజు గుప్తా, కర్రి సత్తిబాబు, సుంకర శ్రీనివాస్, మానేపల్లి వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు పలువురు వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో అంగరంగ వైభవంగా అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం





**కాకినాడ జిల్లా, జగ్గంపేట: మే 07 (అఖండ భూమి న్యూస్):** క్షత్రియ సేవా సమితి, జగ్గంపేట ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం జగ్గంపేట గోకవరం రోడ్డులోని క్షత్రియ కళ్యాణ మండపం వద్ద అంగరంగ వైభవంగా జరిగింది. టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు దాట్ల బుచ్చిరాజు, ఇందుకూరి రఘురాజు, పచ్చమట్ల ధర్మరాజు, ఎమ్మెల్సీలు పే రాబత్తుల రాజశేఖర్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, పాకలపాటి రవి వర్మ, దాట్ల సూర్యనారాయణ రాజు, కేవీపీ సత్యనారాయణ రాజు, రాజా సూరిబాబు రాజు, మీసాల రాజు, ఎస్వీఎస్ అప్పలరాజు, తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. విగ్రహ దాత, ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు, ధన్వంతరి సహస్రాయు పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు గొట్టిముక్కల సూర్యనారాయణ వర్మ అలియాస్ రవి వర్మను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, అతిథులు ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. హాజరైన అతిథులందరికీ అల్లూరి సీతారామరాజు ప్రతిమలను జ్ఞాపికలుగా అందించారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం అతిథులు అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర, త్యాగాలపై అతిథులందరూ ప్రసంగించారు. అల్లూరి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అల్లూరి త్యాగాన్ని, దేశభక్తిని నేటి తరానికి చాటిచెప్పాలని, అల్లూరి కుటుంబాన్ని అందరం కలిసి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు ఇర్రిపాక గ్రామంలో ఒకరోజు బస చేసినప్పుడు తన తాత 108 వెండి నాణాలను విరాళంగా అందించారని, ఆ వివరాలు ఇప్పటికీ రాజ ఒమ్మంగి పోలీస్ స్టేషన్ రికార్డుల్లో ఉన్నాయని తెలిపారు. అల్లూరి స్ఫూర్తితోనే తాము రాజకీయంగా పోరాటాలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, అల్లూరి అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జగ్గంపేట క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

# కామారెడ్డి మున్సిపల్ కో-ఆప్షన్ స్థానాల్లో కాంగ్రెస్ హవా

మూడు స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోకి

ఎన్నికైన సభ్యులకు ఘన సన్మానం.







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 7 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. మొత్తం నాలుగు కో-ఆప్షన్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో పొత్తులో భాగంగా ఒక స్థానాన్ని బీఆర్ఎస్‌కు కేటాయించగా, మిగిలిన మూడు స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ విజయంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులను కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు1. గోనే సునీత శ్రీనివాస్ 2. ఆస్మా ముబషిర్, 3.అలీ బిన్ అబ్దుల్లా, పొత్తులో భాగంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన కుంభాల రవి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు హాజరై నూతనంగా ఎన్నికైన సభ్యులను అభినందించారు. పూలమాలలు, శాలువాలతో వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ప్రజల విశ్వాసానికి నిదర్శనంగా అభివర్ణించారు. కామారెడ్డి మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే కైవసం చేసుకుందని, ఇప్పుడు కో-ఆప్షన్ స్థానాల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతుగా తీర్పు ఇచ్చారని అన్నారు. పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ ఒక కో-ఆప్షన్ స్థానాన్ని బీఆర్ఎస్‌కు కేటాయించామని పేర్కొన్నారు. "కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధికి మారుపేరు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కామారెడ్డిని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతాం అని తెలిపారు. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించిన ఆయన, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గల్లీ, ప్రతి వార్డు అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మీరు ప్రజల ఆశయాలను నెరవేర్చే ప్రజాప్రతినిధులుగా పనిచేయాలి. మీ మీ గల్లీల్లో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ముందుకు సాగాలి. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. మీ పనితీరుతో కాంగ్రెస్ పార్టీకి, నాకు మంచి పేరు తీసుకురావాలి అని సూచించారు. రాష్ట్రంలోనే కామారెడ్డి మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా నిలబెట్టే బాధ్యత అందరిదని పేర్కొన్న షబ్బీర్ అలీ గారు, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా పనిచేయాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేణి సందీప్ , గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ ఉమా శ్రీనివాస్ ,జిల్లా ఉపాధ్యక్షులు పండ్ల రాజు , రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇలియాస్, గంప ప్రసాద్, పాత దివ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 55 కేజీల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

ఇద్దరు నిందితుల అరెస్టు,పరారీలో సూత్రధారి

నిందితుల వివరాలను వెల్లడించిన బెల్లంపల్లి ఏసిపి





**బెల్లంపల్లి మే 07(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం నకిలీ పత్తి విత్తనాలను పట్టుకోవడం జరిగింది.వివరాల్లోకి వెళితే కొండపల్లి రాజేశం నివాసం పెరికపల్లి, అలాగే అట్కాపురం నివాసం నేన్నెల అనే ఇద్దరు వ్యక్తులు ప్రభుత్వ అనుమతి లేని నకిలీ పత్తి విత్తనాలు రైతులకి అమ్ముతున్నారని, అలాగే ఇంట్లో అక్రమంగా నకిలీ పత్తి విత్తనాలు కలిగి ఉన్నారని వచ్చిన సమాచారం మేరకు,బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి ఎస్.ప్రేమ్ కుమార్ ని తీసుకొని, తాళ్ళగురిజాల ఎస్ఐ రామకృష్ణ పెరికపల్లి గ్రామంలోని కొండపల్లి రాజేశం ఇంటికి వెళ్లి,ఇంటి ఆవరణలో తనిఖీ చేయగా ఒక సంచిలో ప్రభుత్వం అనుమతి లేని 29.5 కిలోల నకిలీ పత్తి విత్తనాలు దొరికినవి. తరువాత నెన్నెల గ్రామంలోని అట్కాపురం సురేష్ ఇంటికి వెళ్లి అతని ఇంటి ఆవరణలో తనిఖీ చేయగా ఇంటి వెనకాల పెరుగులో 25.5 కిలోల నకిలీ పత్తి విత్తనాలు దొరికినవి. ఇట్టి పత్తి విత్తనాలను వారు ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొటారు శ్రీనివాసరావు అనే వ్యక్తి వద్ద నుండి తక్కువ ధరకు తీసుకొని బెల్లంపల్లి, నేన్నెల చుట్టుపక్కల రైతులకి మోసపురితంగా,మాయమాటలు చెప్పి ఎక్కువ దరకి అమ్మి డబ్బులు సంపాదిస్తున్నారు.ఇట్టి పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాలు మొత్తం 55 కిలోలు, వాటి విలువ దాదాపు 1,32,000/-రూపాయలు ఉంటుంది. నకిలీ పత్తి విత్తనాలు వాడటం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని,అదే విధంగా ఈ విత్తనాలు వాడటం వల్ల పర్యావరణంపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు.అందువల్ల రైతులు ప్రభుత్వం సరఫరా చేసే పత్తి విత్తనాలను వాడాలని అదేవిధంగా లైసెన్సు అనుమతి పొందిన ఫెర్టిలైజర్ దుకాణాల్లో మందులను తీసుకొని రసీదును తప్పకుండా తీసుకోవాలని అన్నారు.రైతులు దళారుల మాయమాటలు నమ్మి ఈ నకిలీ విత్తనాల బారి నుండి మోసపోకుండా ఉండాలని మా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కూడా అవగాహన కార్యక్రమాలను కూడా పెట్టడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో ఎక్కడైనా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లుగానే అమ్ముతున్నట్లుగాని సమాచారం తెలిస్తే తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీ హెచ్.హనోక్,ఎస్.ప్రేమ్ కుమార్ మండల అగ్రికల్చరల్ ఆఫీసర్,తాళ్ళగురిజాల ఎస్సై రామకృష్ణ తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.


# వర్షాకాల సన్నద్ధతపై జిల్లా స్థాయి సమీక్ష, ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణ






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 07 (అఖండ భూమి న్యూస్):** రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదల నివారణ, విపత్తు నిర్వహణ చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో రాష్ట్ర స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొని, జిల్లాలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, వరదల సమయంలో సమర్థవంతమైన స్పందన, విపత్తు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు. వర్షాకాల సన్నద్ధతలో భాగంగా కామారెడ్డి జిల్లాలో 2026 మే 18న జిల్లా స్థాయి ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపల్ పరిపాలన, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా శాఖలతో పాటు ఇతర అత్యవసర సేవల విభాగాలు పాల్గొంటాయి. ఈ మాక్ ఎక్సర్‌సైజ్ ద్వారా శాఖల మధ్య సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో స్పందన విధానాలు, ప్రజల తరలింపు ప్రక్రియ, రక్షణ చర్యలు, సహాయక కార్యక్రమాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు,వరదల సమయంలో చేపట్టాల్సిన మొత్తం సన్నద్ధతను పరీక్షించనున్నారు. జిల్లా ప్రజలు ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణ సమయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఇది ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే సన్నద్ధత కార్యక్రమం మాత్రమేనని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# మంత్రి సీతక్క పరువు నష్టం దావా: బీఆర్ఎస్‌కు కోర్టు షాక్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 07 (అఖండ భూమి న్యూస్):** అంగన్‌వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోలుపై బీఆర్ఎస్ చేసిన ఆరోపణలను తప్పుడు ప్రచారంగా నిర్ధారిస్తూ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు సంచలన మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 10న బీఆర్ఎస్ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు చేసిన వివాదాస్పద ప్రచారాలను వెంటనే తొలగించాలని కోర్టు ఆదేశించింది. టెండర్ నోటిఫికేషన్ నుంచి చెల్లింపుల వివరాల వరకు అన్ని పత్రాలను పరిశీలించిన న్యాయస్థానం.. రూ.30 కోట్ల అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ ఆరోపణల్లో ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. ప్రభుత్వం ఒక్కో మొబైల్ ఫోన్‌ను రూ.11,650 చొప్పున మొత్తం రూ.44.42 కోట్లతో కొనుగోలు చేయగా, రూ.8,499 విలువైన ఫోన్‌ను రూ.14,499కి కొనుగోలు చేశారంటూ బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసిందని కోర్టు పేర్కొంది. మంత్రి సీతక్క ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఈ ఆరోపణలు చేశారన్న వాదనతో కోర్టు ఏకీభవించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పాటు పార్టీ సోషల్ మీడియా విభాగంపై మంత్రి సీతక్క పరువు నష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసులో మంత్రి సీతక్క తరపున అడ్వకేట్ నాగులూరి కృష్ణ కుమార్ వాదనలు వినిపించారు.

# అక్రమ దుకాణాలు ప్రకటన బోర్డులతొలగింపు

-ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఊరుకోము..

-పోలీసు శాఖ ఆదేశాలు ధిక్కరిస్తే చర్యలు తప్పవు..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 07 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని ఇరువైపు రోడ్లపై పండ్ల దుకాణాలు, ప్రకటన బోర్డుల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, దుకాణాల ఎదుట ప్రకటన బోర్డులు పెట్టవద్దని చెప్పిన వ్యాపారస్తులు వినకపోవడంతో ఆర్మూర్ పోలీసులు అక్రమ దుకాణాలు, ప్రకటన బోర్డులు తొలగించేందుకు గురువారం శ్రీకారం చుట్టారు. ప్రకటన బోర్డులను సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. పోలీసు శాఖ ఆదేశాలను దిక్కరించి దుకాణాలు, ప్రకటన బోర్డులను పెడితే చర్యలు తప్పవని వ్యాపారస్తులను హెచ్చరించారు.

# ఫీజు బకాయల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్సీ కోదండరాంకు వినతి పత్రం అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 07 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పెండింగ్ ఫీజు బకాయిలు రాకపోవడంతో అధ్యాపకులు కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజుబకాయలు విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వపై ఒత్తిడి తీసుకురావాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు ఎమ్మెల్సీ కోదండరాం కు గురువారం విజ్ఞప్తి చేశారు. మూడు సంవత్సరాల కు సంబంధించిన బకాయిలు రాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ప్రతి నెల 600 కోట్ల రూపాయలను విడుదల చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం 1200 కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేసి మిగిలిన పెండింగ్ బకాయిలను విడుదల చేయటం లేదని వాటిని వెంటనే విడుదల చేయాలంటే ఏం చేశారు. వివిధ రకాలైన కోర్సులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు అధ్యాపకులకు యాజమాన్యాలకు న్యాయం చేయాలని ఈ విషయాన్ని వెంటనే సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవలే ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసినందున టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం నూతన కామారెడ్డి జిల్లా తెలంగాణ జన సమితి అధ్యక్షుడిగా నియామకమైన కుంభాల లక్ష్మణ్ యాదవ్ కు అభినందనలు తెలిపారు.

# తమిళనాడులో విజయ్ విజిల్ మోగింది

విజయ్ దళపతికి అభినందనలు తెలిపిన వినయ్ మాదిగ



**యర్రగొండపాలెం మే 07 (అఖండ భూమి న్యూస్):** తమిళనాడు శాసనసభ ఎన్నికలలో ఘన విజయం సాధించిన జోసఫ్ విజయ్ దళపతి కి నా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నపూడి వినయ్ మాదిగ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించి రెండు సంవత్సరాలకే ఇంతటి మెజార్టీ దకటం గతంలో క్రీస్తు శేషులు నందమూరి తారక రామారావుకి, మరియు విజయ్ కే ఈ గౌరవం దక్కిందని ఆయన అన్నారు.తమిళనాడు ప్రజలకు సేవ చేయడంలోనూ, వారి నూతన పురోగతికి శ్రేయస్సుకు అర్థవంతంగా తోడ్పడటంలోనూ ఆయన చేసే కృషిలో సంపూర్ణ విజయం చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఆయన మీద ఎంతో విశ్వాసాన్ని పెట్టుకొని ఆయన ఏర్పాటు చేసిన పార్టీకి ఓట్లు వేయడం జరిగిందన్నారు.తమిళ నాడులో విజయ్ విజిల్ మోగిందన్నారు.ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# యర్రగొందపాలెంలో జనగణనపై ఇంటింటి సర్వే

కుటుంబ వివరాలతో పాటు మరుగుదొడ్లు, గ్యాస్ కనెక్షన్లపై సిబ్బంది ఆరా.



**యర్రగొందపాలెం మే 07 (అఖండ భూమి న్యూస్):** నిరుపేద ప్రజలకు ఉపాధి అవకాశాలతో పాటు మౌలికసదుపాయాలు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జనగణన పేద ప్రజల జీవితాల్లో అనూహ్య మార్పులు తీసుకొచ్చిందని మహిళ పోలీస్ రాధాదేవి అన్నారు. గురువారం యర్రగొందపాలెం పంచాయతీ పరిధిలో జనగణన పై ఇంటింటి సర్వే నిర్వహించినట్లు తెలిపారు.యర్రగొందపాలెం పంచాయతీ పరిధిలో సర్వే నిర్వహించారు.ఒక కుటుంబంలో ఎంతమంది ఉన్నది ప్రతి ఇంటికి మరుగుదొడ్లు, గ్యాస్ కనెక్షన్లు, వాహనాలు అంశాల గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకుని రికార్డ్ రూపంలో రాసుకున్నారు. పక్కాగా ఇంటి సర్వేలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా రాధాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి మేలు జరగాలన్న ఆశయంతో ప్రవేశపెట్టిన జనగణన ప్రజా సంక్షేమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జనగణన ద్వారా ప్రజలందరినీ భాగస్వామ్యం చేసే మహోత్తరమైన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడంపై గ్రామీణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని స్పష్టం చేశారు.ఆమె వెంట ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మీ ప్రసన్న ఉన్నారు.

# ఒక్క నెల ఒక్క గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమంలో



**పుల్లలచెరువు మే 07 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం చౌటపచార్లు గ్రామంలో 7.5.26 నా టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు ఆదేశాల మేరకు పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పోట్ల గోవిందు గారు పాల్గొని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు ఆర్డిఓ పి. ప్రభాకర్ , యమ్అర్ ఓ నలగాటి మల్లికార్జున్ నాయుడు , పుల్లలచెరువు మండలం టిడిపి కన్వీనర్ పోట్ల గోవిందు , ఆర్ యమ్ పి గుండపనేని వెంకటేశ్వర్లు, వేముల అనిల్ , మాగం గోవిందు, మాగం నారాయణ, పారా వెంకటేశ్వర్లు, వంకాయలపాటి నాసరయ్య, గూడూరి ఏసు కృప,మరియు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సున్నిపెంట బ్యాంకు భద్రత పై సీఐ గంటా సుబ్బారావు బ్యాంక్ మేనేజర్ కు సలహాలు సూచనలు






**శ్రీశైలం మే 07 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఆత్మకూరు డిఎస్పీ పర్యవేక్షణలో సుండి పెంట లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ లో సీసీ కెమెరాలు గురించి స్టేట్ బ్యాంక్ మేనేజర్ కి నోటీస్ ఇవ్వటమైనది ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సేఫ్టీ మెజర్మెంట్స్ యాక్ట్ 2013,మేరకు బ్యాంకు నందు తప్పనిసరిగా లోపల బయట మరియు ఏటీఎం సెంటర్లో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని అదే విధంగా వాచ్మెన్ ని నియమించుకోవాలని, కరెంటు పోయినప్పుడు జనరేటర్ గాని సోలార్ సిస్టం అందుబాటులో ఉండాలని ఇతర ముఖ్య జాగ్రత్తలు తెలియజేయడ మైనదని సిఐ గంట సుబ్బారావు తెలిపారు వెంటనే మేనేజర్ స్పందిస్తూ స్పందిస్తూ ముందుగానే బ్యాంకు లోపల వెలుపల సీసీ కెమెరాలు, వాచ్మెన్ ఉన్నారని అలాగె మీరు ఇంకా సూచించిన అదనపు సీసీ కెమెరాలు కూడా పెట్టుకుంటామని సానుకూలంగా స్పందించడం మైదునదని బ్యాంక్ మేనేజర్ తెలిపా .

# దళితుల మీద హేయమైన దాడులు సహించం జడ శ్రవణ్ కుమార్



**మార్కాపురం మే 07 (అఖండ భూమి న్యూస్):** దళితులపై రోజురోజుకి దాడులు తీవ్రమయ్యాయని, ఇకముందు సహించబోమని జడ శ్రవణ్ కుమార్ అన్నారు.గురువారం నాడు మార్కాపురం జిల్లా మాల జేఏసీ నాయకులు,మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జడ శ్రవణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దళితుల మీద దాడులు చేస్తే సహించం అని,దళితులకు ఏ సమస్య వచ్చినా న్యాయ పోరాటంలో ముందు ఉంటానని జడ శ్రవణ్ కుమార్ భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుల్లిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ రిజర్వేషన్ వర్గీకరణ పేరుతో దళితుల విభజించి,దళితుల రిజర్వేషన్ తీసేటటువంటి కుట్రలో భాగంగానే వర్గీకరణ చేశారని,ఎస్సీ రిజర్వేషన్ 20% శాతం పెంచాలి అని, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని,దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ అమలు చేయాలని లేకపోతే దళితులు అందరూ ఐక్యంగా పోరాడుతామని హెచ్చరించారు.అదేవిధంగా ఎస్సీలు చర్చికి పోయే క్రైస్తవులను వేరు చేయాలను దురుద్దేశంతో చర్చిలకు పోతే రిజర్వేషన్ రద్దు కావు అని అశోక్ బాబు తెలిపారు,ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా జేఏసీ అధ్యక్షులు శాంత కుమార్,మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శామ్యూలు,గొట్టిముక్కల యోహాన్,జిల్లా ప్రధాన సలహాదారులు రాజశేఖర్,పి శ్రీనివాసులు,జి ఓబులు,ఎస్ రమేష్,పి ప్రతాప్ కొప్పోలు ఏడుకొండలు,శాంత రావు,జిల్లా లక్ష్మీనారాయణ,కె.వి.కృష్ణారావు మరియు యువకులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భరతమాత ముద్దుబిడ్డ విప్లవ యోధుడు ఆదివాసి

హక్కులకై పోరాటం చేసిన మన్యం వీరుడు

అల్లూరికి విప్లవ జోహార్లు. TUCI మరియు కొమరం

భీమ్ గిరిజన సంఘం తెలియజేయడమే



**తుమ్మల బైల్ శ్రీశైలం మే 07 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా దోర్నాల మండల పరిధిలో తుమ్మల బైల్ చెంచుగూడెం నందు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా టి యు సి ఐ కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళు లర్పించడం అనంతరం జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రం కోసం విధంగా ఆదివాసి గిరిజన హక్కుల కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించిన భారత విప్లవ యోధులు ఆదివాసి గిరిజన మన్యం వీరుడు అల్లూరి వర్ధంతి భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు (1897 జూలై 4 – 1924 మే 7)ఒక మహోజ్వల శక్తి. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీష సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నారు. నేటి పాలకులు ఆదివాసి గిరిజనుల హక్కులను కలవాడమే కాకుండా వారిపై నిర్బంధాన్ని ప్రయోగం చేస్తున్నారని వారి హక్కులను అన్సివేస్తున్నారని. ఆదివాసి చెంచు గిరిజనులు తమ హక్కుల కోసం అల్లూరి పోరాటాన్ని పూర్తిగా తీసుకొని పోరాటం చేయాలని అల్లూరి వర్ధంతి సందర్భంగా పిలుపునియడం జరిగింది ఈ కార్యక్రమంలో తోకల పార్వతి. కామేశ్వరి. అంకన్న. లక్ష్మి కుడుముల వెంకటేశం చిన్నోడు చెవుల బయన్న నాగమయ్య చిన్న వీరన్న వెంకటమ్మ బయమ్మ వీరయ్య చెంచు గిరిజన యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు

# చెంచు గిరిజన సమస్యలపై స్పందించిన మార్కాపురం డి ఎఫ్ ఓ అబ్దుల్ రహీం



**మార్కాపురం శ్రీశైలం మే 07 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం డిఎఫ్ఓ కార్యాలయంలో మార్కాపురం డి.ఎఫ్.ఓ అబ్దుల్ రహీం ను కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం గూడెం టీటీడీపీ ప్రెసిడెంట్ కుడుముల చిన్నోడు. వారు ఆయనను కలిసి వినతి పత్రం ఇచ్చి చెంచు గిరిజన ల వారి సమస్యలపై వారితో మాట్లాడుతూ మార్కాపురం జిల్లా దోర్నాల మండలం నక్కంటి పరిధిలో ఇష్టకామేశ్వరి గిరిజన గూడెంలో దాదాపు 35 కుటుంబాలు ఎన్నో దశాబ్ద కాలం నుండి అక్కడ నివాసముంటున్న ఇష్టకామేశ్వరి చెంచు గిరిజన గూడాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు భాగంగా గూడెంలో నివాసం ఉంటున్న వారికి అడవి హక్కుల చట్టం కింద ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి ఇల్ల నిర్మాణం చేసుకుండేందుకు అనుమతులు ఇవ్వాలి గూడెంలో తాగునీటి సమస్య కోసం మంచినీటి బోర్ ఏర్పాటు చేసి ఇంటింటికి మంచి అందించే ఏర్పాటు చేయాలి. గూడెంలో సమస్యను పరిష్కరించాలి గూడెంలో సోలార్ ఏర్పాటు చేయాలి. దేవాలయం దగ్గర షెడ్డు ఏర్పాటు చేసి దర్శనం చేసుకొనే భక్తులు మంచి సౌకర్యాలు కల్పించాలి భక్తులకు ఇబ్బంది లేకుండా వర్షం పడిన ఎండ వచ్చిన ఇబ్బంది లేకుండా భారీ షెడ్లు ఏర్పాటు చేయాలి. అమ్మవారి టెంపుల్ అభివృద్ధి చేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలి. ఇష్టకామేశ్వరి దేవాలయం వరకు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి భక్తులకు అన్ని రకాల సదుపాయాలు అందేలా చేయాలి గ్రామం అభివృద్ధి కోసం మీరిచ్చే నాలుగు వేలల్లో 300, రూపాయలు కుదింపు చేస్తున్నారు అదనంగా ఫారెస్ట్ శాఖ వెయ్యి రూపాయలు కలిపి గ్రామ అభివృద్ధి అకౌంట్లో జమ చేయాలని బేస్ క్యాంపు టైగర్స్ టేకర్స్ ఈ రంగాల్లో పనిచేస్తున్న వారికి ప్రమోషన్లు జీతాలు పెంచాలి వారికి పని భద్రత ఆరోగ్య భద్రత. కల్పించాలి. ఫారెస్ట్ పరిధిలో పనిచేస్తున్న అదనంగా సెలవులు ఇవ్వాలి. నక్కంటి పరిధిలో ఉన్నటువంటి ఫారెస్ట్ శాఖలో ఈడీసీ చైర్పర్సన్తో చర్చించి వారికి ఉద్యోగ అవకాశాలు చెంచు గిరిజనులకు మాత్రమే కల్పించాలి ఇష్టకామేశ్వరి దేవాలయానికి దర్శనానికి వచ్చి మా గ్రామ అభివృద్ధి కోసం మాకు సాయం చేస్తున్న దాతలకి టికెట్ లేకుండా అనుమతులు ఇవ్వాలి నక్కంటి చెంచు గిరిజన గూడెంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది పాత బోరు మరమ్మత్తు చేయాలి కొత్త బోర్ నిర్మించాలి వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ఇంటింటికి కొలాయి ఏర్పాటు చేయాలి ఈ రెండు చెంచు గిరిజన గుడాల్లో సదుపాయాలు కల్పించుట కోరగా సమస్యలపై స్పందించిన ఆయన తక్షణమే ఈ సమస్యలు పరిష్క రించేల చూస్తానని చెంచు గిరిజన కుటుంబాలకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఆయన కలిసిన వారిలో

కుడుముల చిన్నన్న
చెవిలో పోతయ్య
ఈడీసీ చైర్ పర్సన్
చెవుల ఈదయ్య
చెవుల బసవయ్య
చెవుల బయమ్మ చిగుర్ల.వెంకటమ్మ. చిన్న ఈదయ్య. నాగమయ్య స్వామి. మళ్ళీ నాగయ్య చెవుల బసవయ్య. చెంచు గిరిజనులు

# పల్లపు నాగన్న దొరపాలెంలో గ్రామ సభ: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

-ఒక మండలం-ఒక గ్రామం నాలుగు సార్లు పర్యటన కార్యక్రమం

-క్షేత్రస్థాయిలో సమస్యల గుర్తింపునకు శ్రీకారం

-ప్రతి గురువారం అందుబాటులో ప్రభుత్వ యంత్రాంగం





**గొలుగొండ మే 07 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఒక మండలం – ఒక గ్రామం – నాలుగు సార్లు సందర్శన" కార్యక్రమంలో భాగంగా గొలుగొండ మండలం పల్లపు నాగన్న దొర పాలెం గ్రామంలో గురువారం ఉదయం అధికారుల బృందం పర్యటించింది. ప్రజల వద్దకే పాలనను తీసుకువెళ్లాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ గ్రామ సభకు తహసీల్దార్ కాకర నూకరాజు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు తమ ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా భూ సంబంధిత వివాదాలు, త్రాగునీటి సమస్యలు మరియు సాగునీటి కాల్వల నిర్వహణపై రైతులు, గ్రామస్తులు అధికారులకు పెద్ద ఎత్తున వినతి పత్రాలను సమర్పించారు. గ్రామస్తుల నుండి అర్జీలను స్వీకరించిన తహసీల్దార్ కాకర నూకరాజు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి నెలలో నాలుగు గురువారాల పాటు ఒకే గ్రామాన్ని సందర్శించడం ద్వారా సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే వాటికి పరిష్కారం చూపేందుకే ఈ వినూత్న విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సర్వే సమస్యలు మరియు సాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖల సమన్వయంతో పనులు వేగవంతం చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చైనులు, ఆర్ఎస్డీటీ కొండబాబుతో పాటు పంచాయతీ రాజ్, ఇరిగేషన్ శాఖల ఇంజనీర్లు, పోలీస్ సిబ్బంది, వీఆర్వోలు మరియు గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు. అధికారులు నేరుగా గ్రామానికి వచ్చి తమ సమస్యలను ఓపికగా వినడమే కాకుండా, పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం పట్ల స్థానిక ప్రజలు మరియు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం ఇలా ప్రజల ముంగిటకే వచ్చి సేవలు అందించడం వల్ల పాలనలో పారదర్శకత పెరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టెన్త్ టాపర్లకు ఘన సన్మానం






**ప్రత్తిపాడు, మే 07 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల టెన్త్ విద్యార్థులు ఈ ఏడాది అద్భుత ఫలితాలు సాధించి ప్రభుత్వ విద్య ప్రతిష్ఠను మరింత పెంచారని నియోజకవర్గ ప్రత్యేక అధికారి,సబ్ కలెక్టర్ ఎ శ్రీనివాసరావు అన్నారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని 9 హైస్కూళ్లకు చెందిన 18 మంది టెన్త్ టాపర్లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్న వంద రోజుల ప్రణాళిక,ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ,సెలవు దినాల్లోనూ నిర్వహించిన ప్రత్యేక శిక్షణ తరగతుల ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు.టెన్త్ ఫలితాలు ప్రతి విద్యార్థి జీవితంలో కీలక మలుపు అని పేర్కొన్న ఆయన,చదువును మధ్యలోనే ఆపకుండా ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు.కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ప్రోత్సహించారు.దివంగత వ్యాయామ ఉపాధ్యాయుడు కోడి వెంకట్రావు జ్ఞాపకార్థంగా ఆయన తనయుడు కోడి శ్రీనివాసరావు సొంత నిధులతో టాపర్లను సన్మానించడం ఆదర్శనీయమని జిల్లా యూటీఎఫ్ అధ్యక్షుడు సూరిబాబు,ఎంఈఓలు వి.రాజుబాబు, వై.అచ్చిరాజు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొమ్ముల కన్నబాబు,వెలుగుల నాని,దాసం శేషారావు,గొంతిన సురేష్,యూటీఎఫ్ నాయకులు కె.శ్రీను,మిరియాల రాజబాబు,దొడ్డిపట్ల రాజబాబు, రామలింగేశ్వరరావు,ఎంవీ రమణ,ఉపాధ్యాయులు ప్రసాద్ బాబు,సూర్యనారాయణ,సూర్యావతి తదితరులు పాల్గొన్నారు.

# గొలుగొండలో గ్యాస్ మాఫియా మాయాజాలం

# అమాయక ప్రజలే లక్ష్యంగా 'నవ్య' గ్యాస్ ఏజెన్సీ అక్రమాలు!



**గొలుగొండ మే 07 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని గ్యాస్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాతవరం కేంద్రంగా నడుస్తున్న 'నవ్య ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ' నిర్వాహకులు, సరఫరాదారులు కలిసి సామాన్య ప్రజలను నిలువునా వంచిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులను లక్ష్యంగా చేసుకుని ఈ అక్రమ దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

ఏమిటా అక్రమం?– మోసపూరిత విధానం: వినియోగదారుల ఫిర్యాదుల ప్రకారం.. గ్యాస్ డెలివరీ చేసే వ్యక్తులు గ్రామాల్లోకి వచ్చి, "డెలివరీ ప్రక్రియ కోసం" అంటూ వినియోగదారుల మొబైల్ ఫోన్లకు వచ్చిన ఓటీపీ లను సేకరిస్తున్నారు. తీరా ఓటీపీ తీసుకున్న తర్వాత, సిలిండర్ ఇవ్వకుండానే అక్కడి నుండి వెళ్లిపోతున్నారు. కొద్దిసేపటికే సదరు వినియోగదారుడికి "గ్యాస్ డెలివరీ పూర్తయింది" అని మొబైల్ సందేశం వస్తోంది.

**హోటళ్లకు మళ్లింపు..**

బ్లాక్ మార్కెట్ విక్రయాలు: సామాన్యుల పేరుతో బుక్ అయిన ఈ సిలిండర్లను అసలు కస్టమర్లకు ఇవ్వకుండా, నిర్వాహకులు వాటిని హోటళ్లకు లేదా ఇతర వ్యాపార సంస్థలకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనివల్ల నిజమైన వినియోగదారులు సిలిండర్ కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. ఒక్కసారి డెలివరీ అయినట్లు నమోదైతే, మళ్లీ బుక్ చేసుకునేందుకు సమయం పట్టడంతో గృహిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ప్రశ్నిస్తే దురుసు ప్రవర్తన:** బొలెరో వాహనంపై గ్యాస్ సరఫరా చేసే వ్యక్తులను దీనిపై నిలదీస్తే, వారు వినియోగదారుల పట్ల అత్యంత అభ్యంతరకరంగా, చీదరించుకుంటూ మాట్లాడుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండదండలు ఉన్నాయనే ధీమాతోనే వీరు ఇలా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**ప్రజల డిమాండ్:** ఈ దందాపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని బాధితులు కోరుతున్నారు. జిల్లా పౌర సరఫరాల శాఖ మరియు ఆయిల్ కంపెనీ అధికారులు విచారణ చేపట్టాలని, అక్రమాలకు పాల్పడుతున్న నవ్య ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ లైసెన్స్పై చర్యలు తీసుకోవాలని, గ్యాస్ సరఫరాలో పారదర్శకత పెంచి, సామాన్యులకు సక్రమంగా గ్యాస్ అందేలా చూడాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గొలుగొండ మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

అఖండ భూమి
శుక్రవారం 08-05-2026

# టీ స్టాల్‌లో వ్యక్తిపై కత్తితో దాడి: 8 చోట్ల పోట్లు

చిలకలూరిపేటలో కలకలం







**చిలకలూరిపేట మే 07 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో పట్టపగలే జరిగిన ఒక ఘోరమైన దాడి స్థానికంగా తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. పాత కక్షల నేపథ్యంలో ఒక వ్యక్తిపై దుండగుడు కత్తితో విచక్షణారహితంగా దాడి చేసిన ఘటన గురువారం చోటుచేసుకుంది. పట్టణంలోని సుభాని నగర్ ప్రాంతానికి చెందిన జానీ భాష అనే వ్యక్తి, అడ్డరోడ్డు సెంటర్ లోని సాయి కార్తీక్ థియేటర్ సమీపంలో ఉన్న ఒక టీ స్టాల్ వద్ద ఉండగా ఈ దాడి జరిగింది. పట్టణంలోని గుర్రాల చావిడికి చెందిన బషీర్ అనే వ్యక్తి, ఒక్కసారిగా జానీ భాషపై కత్తితో విరుచుకుపడ్డాడు. ఈ దాడిలో జానీ భాషకు సుమారు 8 చోట్ల కత్తిపోట్లు కావడంతో రక్తపు మడుగులో కుప్పకూలిపోయాడు. స్థానికులు సమాచారం అందించడంతో 108 సిబ్బంది వెంటనే స్పందించి బాధితుడిని చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అతడిని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడు మరియు అతని భార్య పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు బషీర్‌కు, జానీ భాషకు మధ్య గత కొంతకాలంగా పాత గొడవలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కక్షల నేపథ్యంలోనే బషీర్ ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు సమాచారం.

పోలీసుల దర్యాప్తు....

పట్టపగలు అందరూ చూస్తుండగానే టీ స్టాల్ వద్ద ఈ ఘటన జరగడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. బాధితుడి స్టేట్‌మెంట్ ఆధారంగా కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## మల్లవోలు గ్రామంలో స్వచ్ఛ పదం కార్యక్రమం పిడిఓ వెంకటస్వామి



**మాచవరం మే 07 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం మల్లవోలు గ్రామంలో గురువారం స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటస్వామి ఆధ్వర్యంలో గ్రామంలోని చెత్తాచెదారాలను తొలగించారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని ప్రతిరోజు గ్రామంలో చెత్త సేకరణ కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు దయచేసి చెత్తను రోడ్ల పైన వేయొద్దని మీ వద్దకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని ఆయన సూచించారు మల్లవోలు నుండి మాచవరం వెళ్లే రహదారిని పరిశుభ్రం చేయించారు ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

## మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశశీ

ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని.

మండల ఎంపీపీ రత్న ప్రసాద్.



**చెరుకుపల్లి, ( సిహెచ్ రాంబాబు.రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి మే 07 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలు, సేవలను సకాలంలో అందించాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులదేనని ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్‌లు స్పష్టం చేశారు. మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. డ్రాక్రా సంఘాల సభ్యులకు అందుతున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు, వాటిని వాడుకోవడం గురించి ఏపీఎంఓ త్యాగరాజు వివరించారు. బాల్యవివాహ నిర్మూలన బాల్యవివాహాల నిర్మూలనకు అన్ని శాఖల సమన్వయం అవసరమని సిడిపిఓ అనసూయ తెలిపారు. మండలంలో రాంబట్లవారిపాలెం, కుంచలవారిపాలెం గ్రామాల్లో ఇవి ఎక్కువగా జరుగుతున్నాయని, పంచాయతీ కమిటీలు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులు కేంద్ర నిధులతో చెరుకుపల్లి గ్రామ చెరువు ఆదర్శవంతంగా చర్చిదిద్దుతున్నారని ఎంపీడీవో తెలిపారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో చెన్నకేశవనగర్‌కు త్రాగునీరు పైపులైన్‌లకు రూ.2 కోట్లు మంజూరవుతున్నాయి. గూడవల్లి, ఆరేపల్లి డ్రెయినేజ్ పనులకు కోట్లు కేటాయించారని డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ ఎంఆర్కే మూర్తి తెలిపారు. విద్యా ఫలితాలు మండల ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 584 మార్కులు సాధించి ప్రైవేటు పాఠశాలల రికార్డు మించారని ఎంఈఓ నవీన్ తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులతో కలిపి అధికారులు, ప్రజాప్రతినిధులు దుస్తులు, పూలమాలలతో సత్కరించారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన చేసిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట మే 07 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ పరిధిలోని యడ్లపాడు మండలం, తిమ్మాపురం గ్రామానికి చెందిన చుక్క ఇందిరా ప్రియదర్శిని కు క్యాన్సర్ చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 6 లక్షల రూపాయల విలువైన ఎల్.వో.సి. చెక్కును మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అందజేశారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజల గురించి నిరంతరం ఆలోచించే ప్రభుత్వం అని, ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా ఆదుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం యువ నాయకులు నాగండ్ల రాంబాబు తిమ్మపురం గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లినేని వీర శేఖర్ చుండూరి లోకా బ్రహ్మయ్య , జంగా ప్రసన్న , పుల్లగూర సేవిరీలు పుల్లగూర కిరణ్, దావల రాము మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమానం తో భార్యను హత్య చేసిన భర్త అతని సోదరులు



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె మే 7 (అఖండ భూమి న్యూస్):** బనగానపల్లె మండలం లోని బిరవోలు గ్రామంలో భర్త (వెంకట స్వామి) భార్య (లక్ష్మీ 35 సం,,) మీద అనుమానం తో అతని సోదరులు వెంకటరమణ, శ్రీనివాసులు తో కలిసి హత్య చేశారు. ఈ నెల 2వ తేదీన నా భార్య లక్ష్మీ కనిపించడం లేదంటూ భర్త వెంకటస్వామి నందివర్గం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు. సి ఐ మంజునాథ రెడ్డి విచారణ చేయగా. వెంకట స్వామి భార్య కు పలుకూరు కు వెళదాం అని మాయ మాటలు చెప్పి. పలుకూరుకు వెళ్ళే దరిలో పొలాల్లోకి తీసుకువెళ్ళి భర్త వెంకటస్వామి లక్ష్మీ నీ కాలితో గొంతు నులిమి హత్య చేశాడు. మొదట వారి సోదరులతో కలిసి శవాన్నీ కా ళ్ళకు రాళ్ళు కట్టి బావిలో వేసి. రెండు రోజుల తర్వాత శవం బావిలో తెలివుండగా వెంకట స్వామి చూసి, వారి సోదరులతో బావిలోని శవాన్ని తీసి ఎస్ ఆర్ బి సి కాలువ ప్రక్కన పాతిపెట్టాము అని వారే స్వయంగా ఒప్పుకున్నారు అని సి ఐ మంజునాథ రెడ్డి తెలియచేశారు

## మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి వైద్య సూపర్నెంట్ గౌరీ



**మాచవరం మే 07 (అఖండ భూమి న్యూస్):** మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ సూపర్నెంట్ గౌరీ అన్నారు. గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమాల్లో భాగంగా మాచవరం సచివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ గౌరీ మాట్లాడుతూ మహిళలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అలాగే ఆరోగ్య భద్రతపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు స్పెషల్ ఆఫీసర్ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ప్రతి మొదటి గురువారం గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజల సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విష్ణు చిరంజీవి పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ కోటేశ్వరరావు పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ వైద్యాధికారులు అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

## శ్రీ రుక్మిణి పురం గ్రామంలో గ్రామ సభకు ఐదు అర్జీలు



**మాచవరం మే 07 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం స్వర్ణ గ్రామమైన శ్రీ రుక్మిణి పురం గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామసభకు ఐదు అర్జీలు అందాయని మాచవరం మండల తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ గ్రామ సభలో వచ్చిన ప్రతి ఒక్క అర్జీని పరిశీలించి అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగిన వారికి వెంటనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. వన్ విలేజ్ వన్ మంత్ ఫోర్ విజిట్ కార్యక్రమాలు భాగంగా ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నామని ఆన్లైన్లో కూడా నమోదు చేసుకున్న వారి సమస్యలను కూడా వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు ఇది కొరకు సంబంధిత ఫీల్డ్ విచారణ అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమం ప్రతి గురువారం నిర్వహిస్తున్నామన్నారు రి సర్వే పూర్తయిన గ్రామాల్లో ఈ గ్రామ సభలు ఏర్పాటు చేసి ఇంకా మిగిలిన రైతుల యొక్క సమస్యలను పూర్తిస్థాయిలో తెలుసుకొని వాటిని పరిష్కరిస్తామన్నారు నాలుగు వారాలపాటు నిర్వహించి చివరి వారంలో గ్రామంలో స్వీకరించిన అర్జీల పై తీసుకున్న చర్యలను నివేదికను కేటీఆర్ గ్రామ సభలో చదివి వినిపిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ ముక్కంటి విఆర్వో బాలయ్య కోటేశ్వరరావు మండల సర్వేలు సిలోమాను ఖాన్ గ్రామస్తులు అప్పారావు తుల్లి బుల్లి కోటయ్య ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు

## చెరుకుపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం: ఎండిఓ మెహబూబ్ సుభాని మరియు ఎం ఆర్ కె మూర్తి



**చెరుకుపల్లి, మే 07 (అఖండ భూమి న్యూస్):** (సిహెచ్ రాంబాబు రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి గ్రామంలోని ప్రజలకు వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. చెరుకుపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ రహదారిపై చలివేంద్రాన్ని ఎంపీడీవో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. వేసవి ఎండలు, వడగాల్పులు ఉధృతంగా ఉన్న నేపథ్యంలో చలివేంద్రాలు ద్వారా బాటసారులు, ప్రయాణికులు దాహార్తిని తీర్చుకుని ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. చెరుకుపల్లి గ్రామానికి చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి నిత్యం ఎంతోమంది వ్యాపార, కొనుగోలు, ప్రయాణాలు దృష్టి వస్తుంటారని, అటువంటి వారికి ముఖ్యంగా రోడ్డు వెంట నడిచే వృద్ధులకు, చిన్నపిల్లలకు ఇది ఎంతగానో ఉపయోగపడతాయని డీసీ చైర్మన్ ఎంఆర్కే మూర్తి అన్నారు. ప్రతిరోజు కుండలను శుభ్రం చేసి వాటిలో శుద్ధమైన త్రాగునీరు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఎంపీడీవో సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు సొంటి సుబ్బయ్య, పంచాయతీ, పారిశుద్ధ్య సిబ్బంది, స్థానికులు పలువురు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీలు

## నిర్వహించిన ఏవో జోకా అమృత






**ప్రత్తిపాడు, మే 07 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలంలోని ఒమ్మంగి, ఏలూరు గ్రామాల్లో ఉన్నఎరువులు, పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, పురుగుమందుల స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మాత్రమే విక్రయించాలని దుకాణదారులకు సూచించారు. రైతులు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. అలాగే విత్తనాలను రైతులకు విక్రయించే ముందు వాటి మొలక శాతం నిర్ధారించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిషేధించిన పురుగుమందులు, గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) మందులను ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మరాదని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు అందేలా నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత తెలిపారు.

## గోనెడలో అల్లు తాతయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

సేవా కార్యక్రమాలే ట్రస్ట్ లక్ష్యం

చైర్మన్ అల్లు శివరామకృష్ణ






**కిర్లంపూడి, మే 07 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అల్లు తాతయ్య (చిన్నబ్బాయి) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ, మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ సభ్యులు ప్రారంభించి గ్రామస్తులకు, ప్రయాణికులకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ అల్లు శివరామకృష్ణ మాట్లాడుతూ ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులు, ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గోకాడ రాజా భీమనోదులు వీరబాబు, కొప్పన కృష్ణ, పసుపులేటి సత్యనారాయణ, కొప్పన రాంబాబు, అరటా పెద్ద పోలీసు, నీలం బాబులు, కడియాలు చిన్న, కొప్పన సూరిబాబు, బలం రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్ల కొరకు దరఖాస్తు చేసుకోండి

యర్రగొందపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు ఇ.వి. రమణ



**యర్రగొందపాలెం మే 07 (అఖండ భూమి న్యూస్):** చిన్న సన్నకార రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాల కోసం యర్రగొందపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల రైతులు దరఖాస్తు చేసుకోవాలని గురువారం యర్రగొందపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు ఇ.వి. రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచ రైతులు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మినీ ట్రాక్టర్లు, ట్రాక్టర్ తో దున్నే యంత్ర పరికరాలు, బేలర్లు, తైవాన్ స్ప్రేయర్లు, తదితర వ్యవసాయ పనిముట్లు రాయితీతో రైతులకు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. చిన్న సన్నకారు రైతులు, మహిళా రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీతో మరియు ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీతో ఎస్ఎంఏఎం పథకం కింద అందించనున్నట్లు చెప్పారు. నాలుగు మండలాల మీద 75 లక్షలు సబ్సిడీ నిధులు ప్రభుత్వం మంజూరు చేసినట్లు చెప్పారు. వ్యవసాయ భూమి కలిగి లేదా ఆర్వోఆర్ భూమి కలిగిన రైతులు మాత్రమే అర్హులు, 2024-25 సంవత్సరానికి సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను పొందిన రైతు కుటుంబాలు అనర్హులు, దరఖాస్తు చేసుకున్న రైతులను లాటరీ పద్ధతి ద్వారా జిల్లా ఇన్చార్జి మంత్రి సమక్షంలో ఎంపిక చేస్తారు. ఆసక్తిగల రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఇ.వి. రమణ కోరారు. మరింత సమాచారం కొరకు స్థానిక రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించవలసిందిగా చెప్పారు.

## ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం పరిశీలకుడిగా పత్తి కుమార్...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ మేడ్చల్ మే 07 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం పరిశీలకుడిగా పత్తి కుమార్ నియమితుడయ్యాడు..పీసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశాడు..తన నియామకానికి సహకరించిన ఏఐసీసీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు రాజేంద్ర పాల్ గౌతమ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కవ్వంపల్లి సత్యనారాయణలకు పత్తి కుమార్ కృతజ్ఞతలు తెలిపాడు..తన రాజకీయ ఎదుగుదలకు కారణమైన నాగరిగారి ప్రీతం అన్నకు ధన్యవాదాలు చెప్పాడు..ఉమ్మడి జిల్లా పరిధిలోని వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో పార్టీ పదవుల కోసం ఆశావహులతో సమావేశం నిర్వహించనున్నట్లు పత్తి కుమార్ వెల్లడించాడు..జిల్లా అధ్యక్ష పదవులు, రాష్ట్ర కమిటీ పదవుల కోసం దరఖాస్తులు తీసుకొని అధిష్టానానికి అందజేస్తానని, తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నాడు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : నల్లగొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ శాలిగౌరారం మే 07 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండల కేంద్రంలో గురువారం సందడి నెలకొంది..మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్.ఎస్.యు.ఐ నాయకులు మిరియాల సాయి - పరిమళల వివాహ రిసెప్షన్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది..ఈ వేడుకకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు..రిసెప్షన్ వేడుకకు విచ్చేసిన పున్న కైలాష్ నేత నూతన వధూవరులైన సాయి మరియు పరిమళలను పుష్పగుచ్ఛం అందించి అభినందించారు..అనంతరం వారు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, అన్యోన్యంగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు..ఈ సందర్భంగా వరుడు సాయి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన కాసేపు ముచ్చటించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ శుభకార్యంలో డీసీసీ అధ్యక్షుడితో పాటు తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి మరియు మండల స్థాయికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు...

## మీ పాన్ కార్డును ఉపయోగించి ఎవరైనా లోన్ తీసుకున్నారా? ఇలా తెలుసుకోండి.. సింపుల్ ట్రిక్!




మీ అనుమతి లేకుండా ఎవరైనా మీ పేరు మీద లోన్ లేదా క్రెడిట్ కార్డ్ తీసుకున్నారని మీరు గుర్తిస్తే, మీరు వెంటనే కొన్ని చర్యలు తీసుకోవాలి. మీరు ఈ విషయాన్ని లోన్ ఇచ్చిన ఆర్థిక సంస్థల దృష్టికి తీసుకురావాలి.. ఆధార్, పాన్ పత్రాలను దొంగిలించి దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. పాన్, ఆధార్‌లో మీ పేరుతో బ్యాంక్ ఖాతాను తెరిచి రుణం తీసుకోవడం వంటి వివిధ రకాల మోసాలకు పాల్పడవచ్చు. దీని కారణంగా మీరు ఇబ్బందుల్లో పడవచ్చు. లేదా మీ క్రెడిట్ రేటింగ్‌ను ప్రభావితం చేయవచ్చు. మీకు రుణం అవసరమైనప్పుడు, మీరు దానిని పొందకపోవచ్చు. అందువల్ల పాన్, ఆధార్ పత్రాలను దుర్వినియోగం చేయకుండా జాగ్రత్త వహించడం చాలా ముఖ్యం. అనుమతి లేకుండా ఎవరైనా మీ పాన్‌ను దుర్వినియోగం చేస్తున్నారో లేదో తెలుసుకోవడం ఎలాగో తెలుసుకుందాం.

**మీ క్రెడిట్ రిపోర్ట్‌ను తనిఖీ చేస్తూ ఉండండి..**

మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయడం వలన మీ పాన్ కింద నమోదు చేయబడిన అన్ని ఆర్థిక కార్యకలాపాలు వెల్లడి అవుతాయి. మీ పాన్, మీ పేరుతో తెరిచిన బ్యాంక్ ఖాతాలు, రుణాలు, క్రెడిట్ కార్డులు మొదలైన వాటి గురించి మీకు అన్నింటి గురించి సమాచారం లభిస్తుంది. మీ క్రెడిట్ నివేదికను తనిఖీ చేయడం మర్చిపోవద్దు. భారతదేశంలో నాలుగు ప్రధాన క్రెడిట్ ఏజెన్సీలు ఉన్నాయి. CIBIL, Experian, Equifax, CRIF eT]jáTT Highmark గుర్తింపు పొందిన క్రెడిట్ బ్యూరోలు. భారతదేశంలో %జ×దీ×ూ% అత్యంత విస్తృతంగా ఉపయోగించబడుతున్నప్పటికీ, మీరు పైన పేర్కొన్న నాలుగు నుండి క్రెడిట్ నివేదికను పొందవచ్చు. మీరు ఆ క్రెడిట్ బ్యూరోల అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లి నివేదికను పొందవచ్చు. లేదా PhonePe, Paytm, Google Pay, బ్యాంక్ యాప్‌లు మొదలైన వివిధ ప్లాట్‌ఫామ్‌లలో క్రెడిట్ నివేదికను తనిఖీ చేయవచ్చు. మీ పాన్, మొబైల్ నంబర్ అందించడం ద్వారా మీరు క్రెడిట్ రిపోర్ట్ పొందవచ్చు. మీరు ఒక ఏజెన్సీ నుండి సంవత్సరానికి ఒకసారి ఉచిత రిపోర్ట్ పొందవచ్చు. గమనిక: ఇక్కడ క్రెడిట్ స్కోరు భిన్నంగా ఉంటుంది, క్రెడిట్ నివేదిక భిన్నంగా ఉంటుంది. క్రెడిట్ స్కోరులో 300-900 వరకు స్కోరు మాత్రమే ఉంటుంది. క్రెడిట్ నివేదికలో అన్ని లావాదేవీ వివరాలు ఉంటాయి. మీరు తీసుకున్న రుణాలు, క్రెడిట్ కార్డులు ఏమిటో మీకు తెలుస్తుంది. ఇవి కాకుండా మరేదైనా రుణాలు, క్రెడిట్ కార్డులు రిజిస్టర్ అయ్యాయో లేదో తనిఖీ చేయండి. మీది కాని బ్యాంకు ఖాతాలు ఏమైనా ఉన్నాయా అని తనిఖీ చేయండి. అలాగే, మీ అనుమతి లేకుండా క్రెడిట్ బ్యూరోలకు ఏవైనా విచారణలు జరిగాయో లేదో తనిఖీ చేయండి. వీటిలో ఏవైనా రిజిస్టర్ చేయబడి ఉంటే, మీ పాన్ నంబర్‌ను మరొకరు దుర్వినియోగం చేసే అవకాశం ఉంది.

**మోసగాళ్ళు మీ పేరు మీద రుణం తీసుకుంటే ఏం చేయాలి?**

మీ అనుమతి లేకుండా ఎవరైనా మీ పేరు మీద లోన్ లేదా క్రెడిట్ కార్డ్ తీసుకున్నారని మీరు గుర్తిస్తే, మీరు వెంటనే కొన్ని చర్యలు తీసుకోవాలి. మీరు ఈ విషయాన్ని లోన్ ఇచ్చిన ఆర్థిక సంస్థల దృష్టికి తీసుకురావాలి. మీరు ఈ విషయాన్ని క్రెడిట్ బ్యూరోల దృష్టికి కూడా తీసుకురావాలి. మీరు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

## పతంజలి ఫుడ్స్ స్టాక్ రికార్డు సృష్టించబోతోందా?




ఒక నెలలో పతంజలి ఫుడ్స్ వాటా 20 శాతానికి పెరిగింది. గత ఒక వారం గురించి మాట్లాడుకుంటే, కంపెనీ షేర్లు దాదాపు 15 శాతం పెరిగాయి. ప్రస్తుత సంవత్సరంలో కంపెనీ షేర్లు పెట్టుబడిదారులకు సానుకూలంగా ఉన్నాయి. 7 శాతానికి పైగా.. సోమవారం పతంజలి ఫుడ్స్ షేర్లలో స్వల్ప తగ్గుదల కనిపించినప్పటికీ, గత ఒక నెలలో కంపెనీ షేర్లు 20 శాతం పెరిగాయి. ప్రత్యేకత ఏమిటంటే గత వారంలో కంపెనీ షేర్లలో విపరీతమైన పెరుగుదల కనిపించింది. కంపెనీ బోనస్ షేర్లను ఇస్తామని ప్రకటించినప్పటి నుండి కంపెనీ షేర్లు పెరిగాయి. ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే పతంజలి స్టాక్ 52 వారాల రికార్డును సృష్టించగలదా లేదా? ప్రస్తుత షేరు ధర, 52 వారాల రికార్డు గరిష్ట ధర మధ్య కేవలం రూ.70 తేడా మాత్రమే.ఐ

నిపుణుల అభిప్రాయం ప్రకారం, కంపెనీ త్రైమాసిక ఫలితాలు రాబోతున్నాయి. దీనిలో మెరుగైన గణాంకాలను చూడవచ్చు. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు పెరగవచ్చు.

**ఒక నెలలో 20% పెరుగుదల:**

గత ఒక నెలలో పతంజలి ఫుడ్స్ షేర్లు మంచి పెరుగుదలను చూశాయి. డేటా ప్రకారం, ఒక నెలలో పతంజలి ఫుడ్స్ వాటా 20 శాతానికి పెరిగింది. గత ఒక వారం గురించి మాట్లాడుకుంటే, కంపెనీ షేర్లు దాదాపు 15 శాతం పెరిగాయి. ప్రస్తుత సంవత్సరంలో కంపెనీ షేర్లు పెట్టుబడిదారులకు సానుకూలంగా ఉన్నాయి. 7 శాతానికి పైగా పెరుగుదల కనిపించింది. గత ఒక సంవత్సరంలో కంపెనీ పెట్టుబడిదారులకు దాదాపు 21 శాతం రాబడిని ఇచ్చింది.

**ఆ కంపెనీ కొత్త రికార్డు సృష్టిస్తుందా?**

ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న ఏమిటంటే కంపెనీ స్టాక్ కొత్త రికార్డును సృష్టిస్తుందా? ఎందుకంటే పతంజలి ఫుడ్స్ స్టాక్ 52 వారాల గరిష్ట స్థాయికి చాలా దగ్గరగా కనిపిస్తుంది. డేటాను పరిశీలిస్తే, కంపెనీ 52 వారాల గరిష్ట స్థాయి రూ.2,030. కంపెనీ స్టాక్ సెప్టెంబర్ 4, 2024న ఈ సంఖ్యను తాకింది. ప్రస్తుత షేరు ధర రికార్డు గరిష్ట స్థాయికి దాదాపు రూ.70 దూరంలో ఉంది. అంటే 52 వారాల రికార్డును బద్దలు కొట్టడానికి కంపెనీ షేర్లు ఇంకా 5 శాతం పెరగాలి.

## దేశంలో అత్యంత చెత్తగా ఉండే రైళ్ల గురించి మీకు తెలుసా..?



ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. రైల్వేలో ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ.. కొన్ని రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి. కొన్ని రైళ్లలో ప్రయాణిస్తుంటే ఇలాంటి మురికి రైళ్లు కూడా ఉంటాయా? ఆర్టీసి బస్సుల్లో ఎంత చెత్తవేసినా, ఎంతలా పాడుచేసిన నిమిషాల్లోనే క్లీన్ చేసుకోవచ్చు. కానీ రైళ్లు ఇలాకాదు.. పదుల సంఖ్యలో బోగీలు ఉంటాయి. ఒకేసారి వేల మంది ప్రయాణిస్తుంటారు. ప్రయాణికులలో బాధ్యత కొరవడితే రైళ్లన్ని చెత్తగా మారుతాయి. భారత రైల్వే ప్రయాణికుల కోసం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రత్యేక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తోంది. రైల్వేలో ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పటికీ.. కొన్ని రైళ్లలో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఉన్నాయి. కొన్ని రైళ్లలో ప్రయాణిస్తుంటే ఇలాంటి మురికి రైళ్లు కూడా ఉంటాయా? అనే సందేహం వస్తుంటుంది. మరి అలాంటి మురికి రైళ్లు ఏవో తెలుసుకుందాం.. ఈ రైలు మురికిగా ఉంటుంది. చాలా మంది ప్రయాణికులు దాని పరిశుభ్రత గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2023 లో రైల్వేలకు పరిశుభ్రతకు సంబంధించి 61 ఫిర్యాదులు వచ్చాయి. మీరు ఈ రైలులో టికెట్ బుక్ చేసుకోవాలని ప్లాన్ చేస్తుంటే ఆలోచించడం చాలా ముఖ్యం. ఈ రైలు ఢిల్లీలోని ఆనంద్ విహార్ టెర్మినల్ నుండి బీహార్‌లోని జోగ్ బాని రైల్వే స్టేషన్ మధ్య రాకపోకలు సాగిస్తుంటుంది.

**సహర్సా అమృత్‌సర్ గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్:**

బీహార్ పంజాబ్ వంటి ప్రధాన రాష్ట్రాలను కలిపే కీలకమైన రైళ్లలో ఇది ఒకటి. ఈ రైలులో చాలా సౌకర్యాలు లేవు. రైళ్లలో కనీస సదుపాయాలు సైతం ఉండవు. మురికి టాయిలెట్లు, మురికి క్యాబిన్లు వంటివి దర్శనమిస్తుంటాయి. ఈ రైళ్లలో ప్రయాణిస్తుంటే మురికి సీట్లలో కూర్చున్నట్లు ఉంటుంది. ఈ రైలులో ప్రయాణికులు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం కనిపిస్తుంటుంది. నాన్ స్టాప్‌గా ప్రయాణించే ఈ రైలులో శుభ్రం చేయడానికి కనీసం సమయం ఉండదు. దీంతో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది.

**మాతా వైష్ణో దేవి-బాంద్రా స్వరాజ్ ఎక్స్‌ప్రెస్:**

ఈ రైలు కూడా మురికి రైళ్ల జాబితాలో చేరింది. ఎందుకంటే ఈ రైలులోని శుభ్రత గురించి చాలా మంది ఫిర్యాదు చేశారు. ముంబై నుంచి జమ్మూకశ్మీర్‌లోని వైష్ణోదేవి ఆలయానికి రాకపోకలు రైలులో ఎంతో మంది యాత్రికులు ప్రయాణిస్తుంటారు.

**ఫిరోజ్‌పూర్-అగర్తలా త్రిపుర సుందరి ఎక్స్‌ప్రెస్:**

ఈ రైలు పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ నుంచి త్రిపురలోని అగర్తల మధ్య నడుస్తుంది. ఈ రైలు కూడా మురికిగా ఉంటుంది. దీనిపై కూడా ఎన్నో ఫిర్యాదులు ఉన్నాయి. ఈ రైలులో ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో నిండి ఉంటుంది. ఇందులో ప్రయాణిస్తుంటే మునికిలో కూర్చున్నట్లు ఉంటుంది. సీట్లు అన్ని కూడా మురికిగా ఉంటాయి.

**అజ్మీర్ జమ్ము తావి పూజ ఎక్స్ప్రెస్:**

రాజస్థాన్‌లోని అజ్మీర్ నుండి జమ్మూ కాశ్మీర్ లోని జమ్ముతావి వరకు నడిచే ఈ సూపర్ ఫాస్ట్ ట్రైన్ మూడు నాలుగు రాష్ట్రాల మీదుగా వెయ్యి కిలోమీటర్ల పైగా ప్రయాణం చేస్తుంది. ఈ రైలు పూర్తిగా దుర్గంధంగా ఉంటుంది. ఎక్కడ చూసినా అపరిశుభ్రతే దర్శనమిస్తుంది. దుర్వాసన వెదజల్లుతుంది. దేశంలోనే అపరిశుభ్రమైన రైళ్లల్లో ఇది ఒకటి.

## మహిళలకు గుడ్‌న్యూస్.. ఒక్క రోజులోనే భారీగా పతనమైన బంగారం ధర..




ఈ ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయి. అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. అమెరికా డాలర్ బలపడటం, ఆసియా మార్కెట్లలో డిమాండ్ పెరగడం వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. అదనంగా, కేంద్ర బ్యాంకుల బంగారం నిల్వలు.. ఆగకుండా పరుగులు పెడుతున్న బంగారం ధర లక్ష దాటేసింది. అయితే నిన్న తులం బంగారంపై రూ.1040 వరకు పెరిగిన విషయం తెలిసిందే. అయితే తాజాగా జూలై 24న మధ్యాహ్నం సమయానికి భారీగా తగ్గుముఖం పట్టింది. 24 క్యారెట్ల తులం బంగారం పై ఏకంగా 1360 రూపాయలు తగ్గింది. నిన్న తులం ధర లక్షా 2,330 రూపాయలు ఉండగా, ఈ రోజు లక్షా 970 రూపాయలకు దిగి వచ్చింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 1250 రూపాయలు తగ్గి ప్రస్తుతం 92,550 రూపాయలకు చేరుకుంది. ఇక వెండి విషయానికొస్తే వెయ్యి రూపాయలు తగ్గి ప్రస్తుతం కిలో వెండి ధర లక్షా 18 వేల రూపాయలకు చేరుకుంది. అయితే ఇటీవల నుంచి బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఇది సాధారణ కుటుంబాలకు పెద్ద తలనొప్పిగా మారింది. పెళ్లిళ్లు, ఇతర వేడుకలకు బంగారం కొనాలంటేనే సామాన్యులకు పెద్ద సవాలుగా మారిపోయింది. అయితే ఇప్పుడు కొంత ఊరట వచ్చింది. అయినా తులం ధర లక్ష రూపాయలకుపైనే ఉంది. గత కొద్ది రోజులుగా పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు ఈ రోజు కాస్త తగ్గిపోయాయి.

**ఇప్పట్లో బంగారం కొనడం మంచిదేనా?**

మీరు పెళ్లిళ్లు, భవిష్యత్ పెట్టుబడి, ఉంగరాలు, గిఫ్ట్‌లు వంటి విషయాలకు బంగారం కొనాలని ప్లాన్ చేస్తే ప్రస్తుతం ఉన్న ధరలు మంచి అవకాశమే అని చెప్పొవచ్చు. ఎందుకంటే ఇవి తాత్కాలిక తగ్గుదలలు కావచ్చు. త్వరలోనే మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ధరల పెరుగుదలకు కారణాలు:**

ఈ ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయి. అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. అమెరికా డాలర్ బలపడటం, ఆసియా మార్కెట్లలో డిమాండ్ పెరగడం వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. అదనంగా, కేంద్ర బ్యాంకుల బంగారం నిల్వలు, ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు కూడా ఈ ధరల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. వెండి ధరల పెరుగుదలకు పారిశ్రామిక డిమాండ్, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ఎనర్జీ సెక్టార్లలో ఉపయోగం, ఒక ప్రధాన కారణంగా మారింది.

## రూ.6.29 లక్షలకే 7 సీటర్స్ కారు.. 6 ఎయిర్ బ్యాగ్స్, బిగ్ స్క్రీన్, అత్యంత చౌకైన కారు!









కొత్త ట్రైబర్‌లో కంపెనీ పూర్తిగా తాజా క్యాబిన్ అనుభవాన్ని అందించడానికి అనేక మార్పులు చేసింది. బ్రాండ్ ఈ కారులో కొత్త లోగోతో స్టీరింగ్ వీల్‌తో కొత్త లేఅవుట్‌ను పరిచయం చేస్తోంది. క్యాబిన్‌లో ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోకు మద్దతు ఇచ్చే 8-అంగుళాల టచ్‌స్క్రీన్.. ఫ్రెంచ్ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ తన చౌకైన 7-సీట్ల కారు 'రెనాల్ట్ ట్రైబర్' కొత్త ఫేస్‌లిఫ్ట్ మోడల్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. దాదాపు 6 సంవత్సరాల తర్వాత ఈ కాంపాక్ట్ కి ఒక ప్రధాన అప్‌డేట్ లభించింది. గతంలో ఈ కారును చిన్న అప్‌డేట్‌లతో పరిచయం చేస్తోంది. ఆకర్షణీయమైన లుక్స్, అధునాతన లక్షణాలతో కూడిన కొత్త ట్రైబర్ ధరను రూ. 6.29 లక్షల నుండి రూ. 8.64 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య నిర్ణయించారు. ఈ కారును కంపెనీ మొత్తం 4 వేరియంట్లతో మార్కెట్లో విడుదల చేసింది. దీని బేస్ వేరియంట్ ఆథెంటిక్ ధర రూ. 6.29 లక్షలు. ఇందులో కొన్ని ప్రాథమిక ఫీచర్లు ఉన్నాయి. రెండవ వేరియంట్ ఎవల్యూషన్ ధర రూ. 7.24 లక్షలు, మిడ్ వేరియంట్ టెక్నోలో మరికొన్ని ఫీచర్లు అందించింది. దీని ధర రూ. 7.99 లక్షలు. ఇది కాకుండా, టాప్ వేరియంట్ ఎమోషన్ ధర రూ. 8.64 లక్షలు.

**ఈ కారు మునుపటి మోడల్ కంటే ఖరీదైనది:**

కొత్త అప్‌డేట్‌లు, ఫీచర్లలో చేసిన మార్పుల తర్వాత కారు ధరలో స్వల్ప పెరుగుదల ఉంది. మునుపటి మోడల్ రూ. 6.15 లక్షల నుండి ప్రారంభమై టాప్ వేరియంట్‌కు రూ. 8.98 లక్షల వరకు ఉంటుంది. అంటే వేరియంట్‌ను బట్టి దీని ధర రూ. 14,000 నుండి రూ. 41,000 వరకు పెరిగింది. రెనాల్ట్ కొత్త ట్రైబర్‌లో అనేక కాస్మెటిక్ మార్పులు, కొత్త ఫీచర్లు ఉన్నాయి. ఇవి ముఖ్యంగా ఏదైనా ఫేస్‌లిఫ్ట్ మోడల్‌లో కనిపిస్తాయి. అందుకే కొత్త రెనాల్ట్ ట్రైబర్ ఎలా ఉందో చూద్దాం.

**అద్భుతమైన డిజైన్:**

రెనాల్ట్ ట్రైబర్ ఫేస్‌లిఫ్ట్ దాని మునుపటి మోడల్‌తో పోలిస్తే పూర్తిగా కొత్త డిజైన్‌తో వస్తుంది. దీనికి కొత్త ఫ్రంట్ ఫేస్ ఉంది. దీనిలో కొత్త ఫీచర్స్ కనిపిస్తాయి. హెడ్‌లైట్‌ల కోసం కొత్త డిజైన్, అదే యూనిట్‌లో అమర్చిన లు వంటివి దీన్ని మరింత ఆకర్షణీయంగా చేస్తాయి. కంపెనీ ఈ కారును పూర్తిగా కొత్త లోగో, కొత్త ఫ్రంట్ గ్రిల్‌తో పరిచయం చేసింది. ఈ కారు బంపర్ కోసం కొత్త డిజైన్‌ను ఏర్పాటు చేసింది. రెండు వైపులా సిల్వర్ సరౌండింగ్, ఫాగ్ ల్యాంప్‌లతో ఉంటుంది. సైడ్ ప్రొఫైల్ విషయానికి వస్తే ఈ కొత్తగా డిజైన్ చేయబడిన 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, క్రోమ్‌కు బదులుగా గ్లాస్ బ్లాక్ డోర్ హ్యాండిల్స్‌ను పొందుతుంది. వెనుక భాగంలో స్మోక్డ్ టెయిల్-లైట్‌లతో పాటు కొత్త బ్లాక్-అవుట్ ట్రిమ్ జోడించింది. ఇది లెటరింగ్ స్థానంలో కొత్త రెనాల్ట్ డైమండ్ మోటిఫ్‌ను కూడా పొందుతుంది. ఇది ఇప్పుడు టెయిల్‌గేట్ దిగువకు మార్చింది.

**రెనాల్ట్ ట్రైబర్ క్యాబిన్:**

కొత్త ట్రైబర్‌లో కంపెనీ పూర్తిగా తాజా క్యాబిన్ అనుభవాన్ని అందించడానికి అనేక మార్పులు చేసింది. బ్రాండ్ ఈ కారులో కొత్త లోగోతో స్టీరింగ్ వీల్‌తో కొత్త లేఅవుట్‌ను పరిచయం చేస్తోంది. క్యాబిన్‌లో ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోకు మద్దతు ఇచ్చే 8-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ నలుపు, బూడిద రంగుతో ఉంది.

**6 ఎయిర్‌బ్యాగ్స్:**

ఈ కారులో క్రూయిజ్ కంట్రోల్, ఆటో వైపర్లు, ఆటో హెడ్‌ల్యాంప్‌లు, ఆటో ఫోల్డ్ అవుట్ రియర్ వ్యూ మిర్రర్లు , మరెన్నో ఉన్నాయి. భద్రతా పరంగా స్టాండర్డ్‌గా 6 ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ బ్రేకింగ్ డిస్ట్రిబ్యూషన్ తో యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఫ్రంట్ పార్కింగ్ సెన్సార్లు మొదలైనవి ఉన్నాయి. ఈ ఫీచర్స్ అన్ని కూడా నాలుగు వేరియంట్లలో అందుబాటులో ఉంటాయి.

**ఇంజిన్, పనితీరు:**

ఈ కారు ఇంజిన్ మెకానిజంలో కంపెనీ ఎటువంటి మార్పులు చేయలేదు. ఈ కారులో మునుపటిలాగే 1-లీటర్, 3-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజన్ ఉంది. ఈ ఇంజన్ 72 పవర్, 96 % టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఇదే ఇంజన్ కిగర్ లో కూడా అందుబాటులో ఉంది. ఈ ఇంజన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా (ఆటోమేటెడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్) తో జత చేసింది.

## ఫోన్‌కు ప్రాణం పోసేందుకు పవర్‌ఫుల్ బ్యాటరీ..

# ధర కేవలం రూ.7699.. అదరగొట్టే ఫీచర్స్!




మార్కెట్లో రోజుకో స్మార్ట్ ఫోన్ విడుదలవుతోంది. తక్కువ ధరల్లోనే ఎక్కువ ఫీచర్స్ ఉండే ఫోన్‌లను పోటాపోటీగా విడుదల అవుతున్నాయి. ఇక రియల్‌మి నుంచి సరికొత్త ఫోన్ కూడా మార్కెట్లో ఉంది. బడ్జెట్ ధరల్లో ఎక్కువ ఫీచర్స్, సన్నని ఫోన్ అందుబాటులో ఉంది.. మీరు రూ.9,000 బడ్జెట్‌లో కొత్త 5% స్మార్ట్‌ఫోన్ కోసం చూస్తున్నట్లయితే ఈ ధర పరిధిలో మీకు ఫోన్ లభిస్తుంది. ఫోన్ ధర తక్కువగా ఉంటే ఫీచర్లు కూడా తక్కువగా ఉంటాయని మీరు అనుకోవచ్చు. కానీ అది నిజం కాదు. ఈ ఫోన్‌కు ప్రాణం పోసేందుకు కంపెనీ శక్తివంతమైన 6300% బ్యాటరీ, రివర్స్ ఛార్జ్ సపోర్ట్, మిలిటరీ గ్రేడ్ స్ట్రాంగ్ బాడీ, ఫీచర్లను అందించింది. ఈ ఫోన్ ధర ఎంత? ఈ ఫోన్ ఏ స్మార్ట్‌ఫోన్‌లతో పోటీ పడుతుందో తెలుసుకుందాం.

**భారతదేశంలో Realme C71 5G ధర:**

ఈ ఫోన్‌లో రెండు వేరియంట్‌లు ఉన్నాయి. 4GB/64GB kþ¼'sCÙ, 6GB/128GB. 4GB వేరియంట్ ధర రూ.7699, 6%+దీ% వేరియంట్ ధర రూ.8699. ఈ ఫోన్‌ను కంపెనీ వెబ్‌సైట్, ఫ్లిప్‌కార్ట్, ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్‌ల నుండి కొనుగోలు చేయవచ్చు. ఈ శ్రేణిలోఈ బడ్జెట్ ఫోన REDMI A4 5G, Samsung Galaxy F06 5G, POCO C75 5G, LAVA Yuva 5G వంటి ఫోన్‌లతో పోటీపడుతుంది.

స్క్రీన్: ఈ సరసమైన ఫోన్ 90%తో 6.74-అంగుళాల డిస్‌ప్లేను కలిగి ఉంది. ఇది 568 పీక్ బ్రైట్‌నెస్‌తో వస్తుంది.

**చిప్‌సెట్:** ఈ హ్యాండ్‌సెట్‌లో యూనిసోక్ 7250 ప్రాసెసర్‌తో వస్తుంది. వేరియంట్ 12% వరకు వర్చువల్ ని అందిస్తుంది. కెమెరా: వెనుక భాగంలో 50% కెమెరా, ముందు భాగంలో 5% సెల్ఫీ సెన్సార్ ఉన్నాయి. ఈ ఫోన్‌లో మీరు క్లియర్ ఫేస్, ఎరేజర్, డ్యూయల్ వ్యూ వీడియో, ప్రో మోడ్ వంటి లక్షణాలను పొందుతారు.

బ్యాటరీ: ఫోన్‌కు శక్తినివ్వడానికి 6300%పొాష్ట్ర% బ్యాటరీ అందించబడింది. ఇది 45%ఔ% వైర్డు, 6% రివర్స్ ఛార్జ్ సపోర్ట్ వంటి లక్షణాలతో వస్తుంది. ఫోన్ బ్యాటరీ 50 శాతం ఛార్జ్ కావడానికి దాదాపు 36 నిమిషాలు పడుతుంది. ఆపరేటింగ్ సిస్టమ్: ఆండ్రాయిడ్ 15 ఆధారంగా ఈ ఫోన్ పై నడుస్తుంది.

# ఆడియెన్స్ దీనికి కూడా డబ్బులు ఇవ్వాలా?



తెలుగు సినిమాను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ఆలోచనలు ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటాయి. సినిమాను ఎలా తీయాలో మాత్రమే కాదు, దాన్ని జనాల్లోకి ఎలా తీసుకెళ్లాలో కూడా ఆయనకు బాగా తెలుసు. ప్రస్తుతం మహేష్ బాబుతో ఆయన చేస్తున్న అడ్వెంచర్ డ్రామా 'వారణాసి'పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. దాదాపు 1300 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే షూటింగ్ పరంగా కీలక దశకు చేరుకుంది. అయితే సినిమా రిలీజ్‌కు ముందే ఒక టాక్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చెక్కర్లు కొడుతోంది. ఇది విన్న సినీ ప్రియులు కొంత ఆశ్చర్యానికి, మరికొంత ఆందోళనకు గురవుతున్నారు. అసలు విషయం ఏంటంటే, ఈ సినిమాకు సంబంధించిన ఎక్స్‌క్లూజివ్ మేకింగ్ వీడియోలు, తెర వెనుక దృశ్యాలను వారణాసి దీూ అంటూ వీడియో రిలీజ్ చేయడానికి ప్లాన్ లో ఉన్నారట. అయితే చూడటానికి మేకర్స్ ఒక సబ్‌స్క్రిప్షన్ మోడల్‌ను ప్రవేశపెట్టబోతున్నారనే టాక్ వినిపిస్తోంది. సుమారు 199 రూపాయలు చెల్లిస్తేనే ఆ కంటెంట్ చూసే అవకాశం ఉంటుందట. సాధారణంగా మేకింగ్ వీడియోలు అంటే సినిమాపై హైప్ పెంచడానికి ఉచితంగా వదిలే ప్రమోషనల్ స్టఫ్. కానీ రాజమౌళి లాంటి పెద్ద దర్శకుడు ఇలా మేకింగ్ వీడియోలకూ డబ్బులు వసూలు చేయాలని చూడటం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇది నిజంగా జక్కన్న స్ట్రాటజీయేనా లేక కేవలం పుకారా అనేది ఇంకా తేలాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే మాత్రం ప్రేక్షకుల నుంచి నెగిటివ్ రియాక్షన్ వచ్చే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే టికెట్ రేట్ల పెంపుతో సామాన్య ప్రేక్షకుడు థియేటర్‌కు రావాలంటేనే ఆలోచిస్తున్నాడు. ఇలాంటి తరుణంలో కేవలం మేకింగ్ వీడియోల కోసం కూడా డబ్బులు అడగటం అనేది కొంత కరెక్ట్ కాదని నెటిజన్లు పెదవి విరుస్తున్నారు. "సినిమా టికెట్‌కు ఎలాగూ పే చేస్తాం, కానీ షూటింగ్ వీడియోలకూ డబ్బులేంటని" సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. ఒకవేళ బడ్జెట్ రికవరీ కోసమే ఇలా చేస్తున్నారనుకున్నా, ఇది ఎంతవరకు వర్కవుట్ అవుతుందనేది అనుమానమే. ప్రస్తుతం ఈ సినిమా కోసం జక్కన్న హాలీవుడ్ స్థాయి టెక్నాలజీని వాడుతున్నారు. మహేష్ బాబును గతంలో ఎన్నడూ చూడని స్టైల్ లో చూపిస్తూ, ప్రియాంక చోప్రా వంటి గ్లోబల్ స్టార్లను కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగం చేశారు. అంతా బాగానే ఉంది కానీ, ఇలాంటి వినూత్నమైన మార్కెటింగ్ ప్రయత్నాలు బెడిసికొడితే సినిమా ఇమేజ్‌పై ప్రభావం చూపే ఛాన్స్ ఉంది. ఇప్పటికే ఈ సబ్‌స్క్రిప్షన్ వార్తలపై మీమ్స్ రచ్చ మొదలైంది. అసలు విషయం ఏంటనేది చిత్ర యూనిట్ అధికారికంగా క్లారిటీ ఇస్తే తప్ప ఈ గందరగోళం ముగిసేలా లేదు. ఇక రాజమౌళి సినిమా అంటే బాక్సాఫీస్ వద్ద సునామీ ఖాయం. కానీ ఇలాంటి చిన్న చిన్న విషయాల్లో నెగిటివిటీ రాకుండా చూసుకోవడం మేకర్స్ బాధ్యత. బహుశా హాలీవుడ్ సినిమాలకు ఉండే పర్సనల్ యాప్ లేదా క్లబ్ మెంబర్‌షిప్ తరహాలో ఏదైనా ప్లాన్ చేస్తున్నారేమో చూడాలి.



## నార్త్ లో 'పెద్ది'.. భయపడాల్సిన అవసరమే లేదా?

**ముఖ్యంగా చరణ్ ను పూర్తిగా భిన్నమైన పాత్రలో చూపించబోతున్నారని టాక్ వినిపిస్తోంది.**

**మాస్, ఎమోషన్, డ్రామా కలిపిన ప్యాకేజ్ గా సినిమా ఉండబోతుందనే అంచనాలు ఉన్నాయి.**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ పెద్ది జూన్ 4వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కు సిద్ధమవుతోంది. విడుదలకు ముందే ఆ సినిమా అన్ని విషయాల్లో కూడా హాట్ టాపిక్ గా మారుతోంది. థియేట్రికల్ బిజినెస్ రికార్డు స్థాయిలో జరిగిందని కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో పెద్దిపై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఉప్పెనతో ఇండస్ట్రీలో సెన్సేషన్ క్రియేట్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు సాన పెద్ది చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే పవర్ ఫుల్ ఎమోషనల్ కథతో పెద్ది ప్రేక్షకుల ముందుకు రానుందని సమాచారం. ముఖ్యంగా చరణ్ ను పూర్తిగా భిన్నమైన పాత్రలో చూపించబోతున్నారని టాక్ వినిపిస్తోంది. మాస్, ఎమోషన్, డ్రామా కలిపిన ప్యాకేజ్ గా సినిమా ఉండబోతుందనే అంచనాలు ఉన్నాయి. ఇక సినిమాలో జాన్వీ కపూర్ పాత్ర కూడా ప్రత్యేకంగా ఉండబోతుందని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. ఆమెకు ఇది మరో స్ట్రెయిట్ తెలుగు చిత్రం కావడంతో నార్త్ ఆడియన్స్ లో కూడా ఆసక్తి పెరిగింది. దీంతో సినిమా సౌత్ తో పాటు నార్త్ మార్కెట్ లో కూడా మంచి వసూళ్లు సాధించే అవకాశాలు ఉన్నాయని అంతా భావిస్తున్నారు. అయితే పాన్ ఇండియా సినిమాలకు హిందీ బెల్ట్ కలెక్షన్స్ కీలకం. అక్కడ మంచి ఓపెనింగ్స్ రాకపోతే మొత్తం బిజినెస్ పై ప్రభావం పడుతుంది. ఈ నేపథ్యంలో పెద్దికి ఒక్క సవాల్ ఎదురవుతుందనే చర్చ జరుగుతోంది. అదేంటంటే.. జూన్ 5న బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ నటించిన మరో చిత్రం విడుదల కావడం. దీంతో థియేటర్స్ షేరింగ్ విషయంలో పోటీ ఉండొచ్చని భావిస్తున్నారు. కానీ ఆ పోటీని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని సినీ ప్రియులు చెబుతున్నారు. పెద్దికి పాజిటివ్ టాక్ వస్తే, హిందీ మార్కెట్ లో కూడా దాన్ని అడ్డుకోవడం కష్టమేనని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా రామ్ చరణ్ కు ఇప్పటికే పాన్ ఇండియా రేంజ్ లో ఇమేజ్ ఏర్పడింది. గత చిత్రాల ద్వారా హిందీ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇంకా ముఖ్యంగా పెద్ది మూవీని హిందీ మార్కెట్ లో ప్రముఖ సంస్థ జియో స్టూడియోస్ భారీ స్థాయిలో విడుదల చేయడానికి సిద్ధమవుతోంది. థియేటర్స్ విషయంలో ముందుగా ప్లానింగ్ పూర్తి చేసినట్లు సమాచారం. దీంతో స్క్రీన్ కౌంట్ పరంగా పెద్దికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలుస్తోంది. మొత్తంగా చూస్తే, పెద్దికి నార్త్ లో పోటీ ఉన్నప్పటికీ అది పెద్ద అడ్డంకిగా మారే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. కంటెంట్ స్ట్రాంగ్ ఉంటే, పాజిటివ్ టాక్ వస్తే.. బాక్సాఫీస్ వద్ద సినిమా వసూళ్లు సునామీ సృష్టించడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పుడు అందరి దృష్టి జూన్ 4పై పడింది. మరి పెద్ది పాన్ ఇండియా రేంజ్ ఎలాంటి హిట్ అవుతుందో అంతా వేచి చూడాలి.

# నల్ల చీరలో పాయల్ హొయలు





సినీ పరిశ్రమలో ఎప్పుడూ లైమ్ లైట్ లో ఎలా ఉండాలో..ప్రేక్షకుల దృష్టిని ఎలా ఆకర్షించాలో పాయల్ రాజ్‌పుత్‌కు తెలిసినంతగా మరెవరికీ తెలియదేమో!. సోషల్ మీడియాలో నిరంతరం యాక్టివ్‌గా ఉండే ఈ భామ తాజాగా పోస్ట్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌ను ఊపేస్తున్నాయి. బ్లాక్ అండ్ గోల్డ్ లైనింగ్ శారీలో పాయల్ మెరిసిపోతున్న తీరు నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తోంది. అందమైన ఎక్స్‌ప్రెషన్స్‌తో ఈ యంగ్ బ్యూటీ ప్రదర్శించిన హొయలు కుర్రకారును విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ఎంపిక చేసిన బ్లాక్ శారీపై గోల్డ్ షైన్ పాయల్ లుక్ ని ఎలివేట్ చేసిందనే ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ డిజైనర్ శారీలో పంజాబీ సోయగం లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. 2 పాయల్ కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా.. తన మనసులోని భావాలను కూడా అంతే నిజాయితీగా ఓపెనవుతుంది. ఇటీవల ఒక సినిమా ప్రమోషన్స్ సందర్భంగా తెలుగు మీడియా తన దివంగత తండ్రి గురించి అడిగిన ప్రశ్నకు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆ సమయంలో కన్నీటి పర్యంతమై అక్కడి నుండి నిష్క్రమించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. పాయల్ ఎంత సెన్సిటివ్.. ఉద్వేగభరితమైన వ్యక్తి అనేదానికి ఈ ఘటన ఒక ఉదాహరణగా నిలిచింది. అయితే తన వృత్తిగత కట్టుబాట్లకు ప్రాధాన్యతనిస్తూ పాయల్ తన కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తోంది. టాలీవుడ్‌లో ఎలాంటి గాడ్ ఫాదర్ లేకుండానే పాయల్ తన స్వయంకృషితో అవకాశాలను అందుకుంటోంది. అవకాశాలు ఉన్నా లేకపోయినా ఎప్పుడూ ఆశావహ దృక్పథంతో తనను తాను ఒక ఉత్తమ నటిగా మలుచుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కెరీర్ విషయంలో ఎంతో ప్రయోగాత్మక ఆలోచనలతో ముందుకు సాగే పాయల్.... గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను కూడా ఎంచుకుంటూ తనదైన ముద్ర వేస్తోంది. ప్రస్తుతం పాయల్ ధరించిన చీర కట్టుపై ఇంటర్నెట్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ఇక పాయల్ రాజ్‌పుత్ నటిస్తున్న తదుపరి చిత్రాల విషయానికి వస్తే.. ఈ బ్యూటీ ప్రస్తుతం -గోల్‌మాల్- ..-కిరాతక- వంటి ఆసక్తికరమైన ప్రాజెక్టులలో భాగమైంది. -గోల్‌మాల్- చిత్రం ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇది ఒక పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే -కిరాతక- సినిమా కూడా తన కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రంగా నిలుస్తుందని సమాచారం. ఈ రెండు సినిమాలు 2026 ద్వితీయార్థంలో లేదా ఏడాది చివరలో విడుదలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఏంటమ్మా ఈ న్యూ లుక్కు మొత్తానికి పాయల్ రాజ్‌పుత్ తన జీవితంలోని కీలకమైన వ్యక్తిగత, వృత్తిగత వ్యవహారాలను బ్యాలెన్స్ చేస్తూ నటిగా నిరూపించుకునే దిశగా దూసుకుపోతోంది. ఓ పక్క తన తండ్రి జ్ఞాపకాలతో కూడిన ఉద్వేగం..మరోవైపు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసే ఫోటో షూట్‌లతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తోంది. విభిన్నమైన కథాంశాలతో రూపొందుతున్న తన తదుపరి సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటాయో చూడాలి.

# స్టార్ పవర్ మాత్రమే సరిపోదు!




ఒకప్పుడు స్టార్ హీరోల క్రేజ్ తోనే థియేటర్లు హౌస్ ఫుల్ అయిపోయేవి. భారీ కాంబినేషన్లు, క్రేజీ ప్రాజెక్టులు అంటే? చాలు బాక్సాఫీస్ వద్ద రికార్డులు ఖాయమని భావించేవారంతా. కానీ మారుతోన్న కాలంతో పాటు ప్రేక్షకుల అభిరుచి కూడా పూర్తిగా మారిపోయింది. ప్రస్తుతం ప్రేక్షకులు కేవలం హీరోల ఇమేజ్ చూసో లేక భారీ హంగులను చూసో? సినిమాలను ఆదరించడం లేదు. కథలో బలం లేకపోతే ఎంతటి దిగ్గజ నటుల సినిమానైనా నిర్మొహమాటంగా తిరస్కరిస్తున్నారని ఇటీవల విడుదలైన చిత్రాలు నిరూపించాయి. మలయాళ చిత్ర పరిశ్రమలో ఇద్దరు అగ్రతారలు మోహన్ లాల్ - మమ్ముట్టి 18 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కలిసి నటించిన చిత్రం -పేట్రియాట్- ఇద్దరు దిగ్గజాలు ఒకే స్క్రీన్‌పై కనిపిస్తున్నారంటే? అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కానీ ఇటీవల విడుదలైన -పేట్రియాట్- బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. స్టార్ పవర్ ఎంత ఉన్నా? బలహీనమైన కథనం , ఆసక్తి లేని సన్నివేశాల వల్ల కారణగా ప్రేక్షకులు చిత్రాన్ని ఆదరించలేదు. కేవలం కాంబినేషన్ క్రేజ్ సినిమాను గట్టెక్కించలేదని సినిమా ఫలితం మరోసారి రుజువు చేసింది. అలాగే దక్షిణాదిలో అద్భుతమైన నటిగా గుర్తింపు తెచ్చుకున్న సాయి పల్లవి బాలీవుడ్ ఎంట్రీపై భారీ అంచనాలే ఉండేవి. ఆమె నటించిన హిందీ చిత్రం -ఏక్ దిన్- ఎంతో హైప్ మధ్య రిలీజ్ అయింది. నటిగా సాయి పల్లవి పాస్ అయింది. కానీ కథలో దమ్ము లేకపోవడంతో ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఒక నటిగా తన ప్రతిభను చాటుకున్నా? సినిమా విజయవంతం కావడానికి నటన మాత్రమే సరిపోదని పటిష్టమైన కథాంశం ఉండాలని ఈ చిత్రం మరోసారి రుజువు చేసింది. అలాగే విలక్షణ నటుడు ధనుష్ నటించిన -కరా- చిత్రం కూడా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడింది. జాతీయ అవార్డు గ్రహీత, విభిన్నమైన పాత్రలను ఎంచుకునే ధనుష్ సినిమా కూడా నిరాశ పరచడం సినీ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ఈ సినిమాలన్నీ నేర్పుతున్న పాఠం ఒక్కటే. భారీ బడ్జెట్, విదేశీ లొకేషన్లు, స్టార్ కాస్టింగ్ వంటివి అలంకారాలు మాత్రమే. సినిమాకు అసలైన ప్రాణం కథ. అది లేనప్పుడు మిగిలిన ఎన్ని హంగులు ఉన్నా ? అది వృథా ప్రయాసగానే మిగిలిపోతుందన్నది కాదనలేని నిజం. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రేక్షకులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ కంటెంట్‌ను వీక్షిస్తున్నారు. దీంతో వారిలో సినిమాపై అవగాహన పెరిగింది. రొటీన్ ఫార్ములా కథలు, లాజిక్ లేని యాక్షన్ సన్నివేశాలను అంగీకరించడం లేదు. చిన్న సినిమా అయినా? అందులో కొత్తదనం ఉంటే బ్రహ్మరథం పడుతున్నారు. అదే సమయంలో వందల కోట్ల బడ్జెట్ ఉన్న పెద్ద సినిమాల్లో విషయం లేకపోతే మొదటి రోజే తిప్పి కొడుతున్నారు. ఈ ట్రెండ్ స్టార్ హీరోలకు - దర్శకులకు ఓ హెచ్చరిక లాంటిది. స్టార్ పవర్ అనేది ప్రేక్షకులను థియేటర్ వరకు తీసుకురావడానికి మాత్రమే. ఆపై కంటెంట్ మాత్రమే సత్తా చాటాల్సి ఉంటుంది.

# హీరోయిన్ల నిరీక్షణ సక్సెస్ కోసం ఎదురు చూపులు!

ఇండస్ట్రీలో సక్సెస్ అనేది నటీనటుల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ముఖ్యంగా హీరోయిన్ల కెరీర్ గ్రాఫ్ వారు అందుకునే సక్సెస్‌లపైనే ఆధారపడి ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో టాలీవుడ్ లో వరుసగా పెద్ద సినిమాలు వాయిదా పడుతుండటంతో హీరోయిన్ల ఆశలపై నీళ్లు చల్లినట్లు అవుతుంది. అనుకున్న సమయానికి సినిమాలు విడుదల కాకపోవడంతో? నెక్స్ట్ లెవెల్ కెరీర్‌ను ప్లాన్ చేసుకుంటున్న ముద్దుగుమ్మలు నిరీక్షణలో పడిపోతున్నారు. 00:13 / 02:25 పాన్ ఇండియాలో గుర్తింపు దక్కించుకున్న కియారా అద్వానీ యష్ సరసన -టాక్సిక్-లో నటిస్తోంది. ఈ సినిమాపై భారీ ఆశలు పెట్టుకుంది అమ్మడు. ఈ సినిమా షూటింగ్ - రిలీజ్ విషయంలో జరుగుతోన్న జాప్యం అమ్మడిని కొంత ఆందోళనకు గురిచేస్తోంది. ఈ సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో తన క్రేజ్ పెంచుకోవాలని భావించిన కియారాకు



ఈ వాయిదాతో మరో భారీ హిట్ అందుకోవడానికి సమయం పట్టేలా కనిపిస్తోంది. ఇలాంటి క్రేజీ ప్రాజెక్టులు ఆలస్యమైనప్పుడు ఇతర సినిమాలకు డేట్లు కేటాయించడం కూడా సవాలుగా మారుతోందిట. అలాగే అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్ పరిస్థితి కూడా ఇలాగే ఉంది. అమయ్యుడు నటించిన -దేవర- మంచి విజయం సాధించినా ప్రస్తుతం రామ్ చరణ్ సరసన నటిస్తోన్న -పెద్ది- సినిమాతో మరో భారీ బ్లాక్ బస్టర్ అందుకోవాలని ఆరాటపడుతోంది. మార్చిలో రిలీజ్ అవ్వాల్సిన సినిమా జూన్ కి షిఫ్ట్ అవ్వడంతోకొంత నిరాశకు గురైంది. కానీ ప్రొడక్ట్ పై జాన్వీ చాలా నమ్మకంగా ఉంది. -పెద్ది- విజయంతో ప్రేక్షకులకు మరింత దగ్గరవ్వాలని ఎంతో ఆశపడుతోంది. ఈ సినిమా సక్సెస్ అమ్మడికి అత్యంత కీలకమైంది కూడా. పెద్ది తర్వాతే కొత్త ప్రాజెక్ట్ విషయంలో ఓ నిర్ణయానికి వస్తుందని సమాచారం. టాలీవుడ్‌కి సెన్సేషనల్ ఎంట్రీ ఇచ్చిన భాగ్యశ్రీ బోర్సే కూడా వాయిదా ప్రభావానికి గురవుతోంది. ఆమె నటిస్తోన్న తాజా చిత్రం -లెనిన్- విడుదల జూన్ కు వాయిదా పడింది. వరుస ఫ్లాప్ ల పరంపరలో -లెనిన్- తో హిట్ కొట్టి ఫ్లాప్ ఇమేజ్ నుంచి ఎంత తొందరగా బయట పడదామన్నా వాయిదా నిరాశ పరుస్తోంది. ఇలా సినిమాల వాయిదా ప్రభావం విడుదల తేదీలకే పరిమితం కాదు. ఇది హీరోయిన్ల రెమ్యూనరేషన్ , కొత్త అవకాశాలపై కూడా పడుతుంది. ఒక సినిమా హిట్ అయితే వచ్చే క్రేజ్‌తో కొత్త ప్రాజెక్టులు సైన్ చేసే అవకాశం ఉంటుంది. కానీ సినిమాలు వాయిదా పడినప్పుడు పాత సినిమాల ప్రమోషన్ల కోసమే సమయం కేటాయించాల్సి వస్తుంది. దీంతో వారి కెరీర్ ప్రణాళికలు తలకిందులయ్యే అవకాశం ఉంది. కియారా, జాన్వీ, భాగ్యశ్రీ ఇదే సందిగ్ధం లో ఉన్నారు. చిత్ర పరిశ్రమలో నిరీక్షణ అనేది ఓ భాగం. భారీ బడ్జెట్ సినిమాలు, గ్రాఫిక్స్ పనులు ఇతర కారణాల తో వాయిదాలు సహజమే. అయితే అవి హీరోయిన్ల కెరీర్ వేగాన్ని కొంత తగ్గిస్తాయి. అయినా నాణ్యమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడమే ఉత్తమని భావిస్తారన్నది అంతే వాస్తవం. జూన్ నెలలో విడుదలయ్యే ఈ చిత్రాలు భామల నిరీక్షణకు తగిన ప్రతిఫలాన్ని అందిస్తాయని ఆశిద్దాం

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559